ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Districts

సంపుటి - 02 సంచిక -134 | పేజీలు - 8 | వెల - 03/- | మంగళవారం 26 ఆగస్టు 2025

# ప్రతీ నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి

## వైద్య రంగంపై సీఎం చంద్రబాబు సమీక్ష -అధికారులకు కీలక ఆదేశాలు

**మండలానికో 'జన ఔషధి' స్టోర్...**

**బీసీ యువతకు ఉపాధి: సీఎం చంద్రబాబు**

**ఎన్టీఆర్ వైద్య సేవ కింద రూ. 25 లక్షల వరకు ఆరోగ్య బీమా విస్తరణ**

**ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు ప్రణాళిక**

**కుప్పంలో 45 రోజుల్లో ఉచిత వైద్య పరీక్షల పైలట్ ప్రాజెక్టు పూర్తికి ఆదేశం**

**యోగా, నేచరోపతి ప్రోత్సాహానికి ప్రత్యేక చర్యలు, యూనివర్సిటీ ఏర్పాటు యోచన**

అమరావతిఆగస్టు 25 (రిపబ్లిక్ న్యూస్)
రాష్ట్రంలో వైద్య సదుపాయాలు మెరుగుపరచడం, ఆరోగ్య బీమాలో మార్పులు, కొత్త వైద్య కళాశాలలు, ఉచితంగా వైద్య పరీక్షలు, యోగా-నేచురోపతి అభివృద్ధి వంటి అంశాల్లో తీసుకోవాల్సిన చర్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. పేదలపై భారం తగ్గేలా ప్రతీ మండలంలో జనరిక్ ఔషధాలు లభించేలా చూడాలని భావిస్తున్న ముఖ్యమంత్రి... దీనికి సంబంధించి వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులతో సోమవారం సచివాలయంలో జరిగిన సమీక్షలో కీలక నిర్ణయం తీసుకున్నారు. జనఔషధి స్టోర్లు పెట్టేందుకు బీసీ కార్పొరేషన్ నుంచి పెద్దఎత్తున వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తక్షణమే వాటికి అనుమతులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. దీంతో పేదలకు తక్కువ ధరకే మెడిసిన్స్ లభించడమే కాకుండా, బీసీ యువతకు విస్తృతంగా ఉపాధి లభించేందుకు మార్గం సుగుమం అయ్యింది.

**రూ.25 లక్షల వరకు వైద్య బీమాపై కసరత్తు**

ఎన్టీఆర్ వైద్య సేవ కింద రూ.25 లక్షల వరకు వైద్య బీమా అందించే అంశంపైనా సమీక్షలో చర్చించారు. ప్రస్తుతం ఉన్న విధానం ద్వారా 1.43 కోట్ల కుటుంబాలకు మాత్రమే లబ్ధి కలుగుతుండగా, దీనిని 1.63 కోట్ల కుటుంబాలకు వర్తించేలా మార్పులు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

మిగతాది 2లో...





# సంకటంగా సుంకాలు

2లో.

**అమెరికా 50 శాతం సుంకాలు..**

**.నేడు పీఎంవోలో కీలక సమావేశం**

**భారత ఎగుమతులపై రెట్టింపు సుంకాలు విధించిన అమెరికా**

**బుధవారం నుంచి 50 శాతానికి పెరగనున్న పన్నుల భారం**

**ఎగుమతిదారుల కోసం రేపు పీఎంవో ఉన్నతస్థాయి సమావేశం**

**రంగాల వారీగా సాయం అందించే ప్రతిపాదనపై ప్రభుత్వ మొగ్గు**

**చిన్న, మధ్యతరహా పరిశ్రమల పరిరక్షణే ప్రధాన లక్ష్యం**

## మెప్మా, ర్యాపిడో భాగస్వామ్యంతో మహిళలకు స్వయం ఉపాధి

**ఇది ఆరంభం మాత్రమేద**

**: మంత్రి నారా లోకేశ్**

**తొమ్మిది నగరాల్లో 1,003 మంది మహిళలకు లబ్ధి**



అమరావతిఆగస్టు 25 (రిపబ్లిక్ న్యూస్)
రాష్ట్రంలో మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు ˘త్ఫలితాలనిస్తున్నాయని, ర్యాపిడో భాగస్వామ్యంతో అమలు చేస్తున్న స్వయం ఉపాధి పథకం ఈ ప్రస్థానంలో ఒక ఆరంభం మాత్రమేనని మానవ వనరులు, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ మహిళలకు అన్ని రంగాల్లో ప్రోత్సాహం అందిస్తుందని,2లో...

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం

**విజయవాడలో ఇంటింటికీ వెళ్లి కార్డులు అందజేసిన మంత్రి నాదెండ్ల**

**సెప్టెంబర్ 15 నాటికి పంపిణీ పూర్తి చేయాలని లక్ష్యం**

అమరావతిఆగస్టు 25 (రిపబ్లిక్ న్యూస్)
రాష్ట్రంలో కొత్తగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో ప్రారంభమైంది. పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సోమవారం విజయవాడ, పెనమలూరు ప్రాంతాల్లో స్వయంగా ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు కార్డులను అందజేసి ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మిగతాది 2లో...



## జిల్లాలో మీరే కమాండర్లు

**: వైసీపీ నేతలకు సజ్జల దిశానిర్దేశం**

**వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శులతో సజ్జల సమావేశం**

**పార్టీ పునాదులను బలోపేతం చేయాలని సజ్జల పిలుపు**

**ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని దిశానిర్దేశం**



అమరావతిఆగస్టు 25 (రిపబ్లిక్ న్యూస్)
వైసీపీ పునాదులను క్షేత్రస్థాయి నుంచి మరింత పటిష్ఠం చేయడంపై ఆ పార్టీ నాయకత్వం దృష్టి సారించింది. ప్రజా సమస్యలపై పోరాడుతూ, ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వాన్ని నిలదీయాలని పార్టీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శులకు పిలుపునిచ్చారు.మిగతాది 2లో...

## మోసం చేయడంలో ఇద్దరూ ఇద్దదే

- **ఉద్యోగాల పేరుతో టోపీ పెట్టిన మోడీ,రేవంత్**
- **హామీలు నెరవేర్చకుండా మభ్యపెడుతున్న సిఎం**
- **తెలంగాణ భవన్‌లో కెటిఆర్ విమర్శలు**



2లో.

# ఉస్మానియాను స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్‌లా అభివృద్ధి చేద్దాం

- **తెలంగాణ, ఉస్మానియా రెండూ అవిభక్త కవలలు**
- **తెలంగాణ పదానికి ప్రత్యామ్నాయం ఉస్మానియా**
- **మహామహులంతా ఇక్కడి నుంచి ఉద్భవించిన వారే**
- **ఓయూకు పూర్వ వైభం తీసుకొచ్చేలా ప్రతిపాదనలు**
- **నిధులు ఇచ్చి అభివృద్ధి చేసేందుకు వెనకాడం**
- **యూనివర్సిటీ అభివృద్ధి అధ్యయనానికి ఇంజనీర్స్ కమిటీ**
- **ఓయూలో వసతి గృహాలను ప్రారంభించిన సిఎం రేవంత్**




హైదరాబాద్,ఆగస్టు 25 (రిపబ్లిక్ న్యూస్) తెలంగాణ పదానికి ప్రత్యామ్నాయం ఉస్మానియా యూనివర్సిటీ అని, తెలంగాణ, ఉస్మానియా రెండూ అవిభక్త కవలల్లాంటివని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. చదువుతోపాటు పోరాటాన్ని నేర్పించే గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ అన్నారు.. రాజకీయ నాయకులు తమ ప్రయోజనాల కోసం చేతులెత్తేసినప్పుడు.. తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లింది కూడా ఉస్మానియా యూనివర్సిటీ అన్నారు. ఉస్మానియా వర్సిటీలో రూ.90 కోట్లతో నిర్మించిన భవనాలను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. దుందుభి, బీమా వసతి భవనాలను ప్రారంభించిన అనంతరం.. డిజిటల్ లైబ్రరీ, రీడింగ్ రూమ్‌లకు శంకుస్థాపన చేశారు మిగతాది 2లో...

## గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్

**చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయం**



2లో.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం

రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4.42 కోట్ల మంది లబ్ధిదారులకు ఈ స్మార్ట్ కార్డులను అందించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, సెప్టెంబర్ 15వ తేదీలోగా రాష్ట్రంలోని ప్రతి లబ్ధిదారుని ఇంటికి స్మార్ట్ కార్డును చేర్చేలా లక్ష్యం నిర్దేశించుకున్నామని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లాలో 5.90 లక్షల మందికి, కృష్ణా జిల్లాలో 5.17 లక్షల మందికి ఈ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ఈ కొత్త కార్డుల ద్వారా లబ్ధిదారులు రాష్ట్రంలోని ఏ చౌకధరల దుకాణంలోనైనా రేషన్ సరుకులు తీసుకునే వెసులుబాటు కలుగుతుందని స్పష్టం చేశారు.



ఈ స్మార్ట్ కార్డులో ఉండే క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా లబ్ధిదారుడు ఎప్పుడు, ఎక్కడ సరుకులు తీసుకున్నాడనే సమాచారం నేరుగా ప్రభుత్వానికి చేరుతుందని, దీనివల్ల పంపిణీ వ్యవస్థలో పూర్తి పారదర్శకత సాధ్యమవుతుందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలోని 29 వేల రేషన్ దుకాణాల ద్వారా ప్రజల అవసరాలకు అనుగుణంగా కందిపప్పు, పామాయిల్, గోధుమలు వంటివి సరఫరా చేస్తున్నామని, ఇందుకోసం పీఓఎస్ మిషన్లను కూడా అప్‌గ్రేడ్ చేశామని అన్నారు.

గిరిజన, మారుమూల ప్రాంతాల ప్రజల సౌకర్యం కోసం సబ్-రేషన్ డిపోల ఏర్పాటుపై ముఖ్యమంత్రితో చర్చిస్తున్నట్లు తెలిపారు. కార్డులో పేర్ల మార్పులు, చేర్పుల కోసం స్థానిక గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఏవైనా సందేహాలుంటే టోల్ ఫ్రీ నంబర్ 1967కు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవచ్చని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, బోడే ప్రసాద్, పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరభ్ గౌర్, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మెప్మా, ర్యాపిడో భాగస్వామ్యంతో మహిళలకు స్వయం ఉపాధి

వెయ్యి మందికి పైగా మహిళలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

**ఆర్థిక స్వావలంబన దిశగా మహిళలు**

ప్రభుత్వం అందించిన ప్రోత్సాహం, మెప్మా సహకారంతో ఆంధ్రప్రదేశ్‌లోని మహిళలు స్వయం ఉపాధి మార్గంలో దూసుకెళుతున్నారు. 'ఒక కుటుంబం %-% ఒక వ్యాపారవేత్త' అనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన స్ఫూర్తితో ఈ ఏడాది మార్చి 8న ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఇందులో భాగంగా మెప్మా, డ్వాక్రా సంఘాల ద్వారా అర్హులైన మహిళలకు బ్యాంకుల నుంచి రుణ సౌకర్యం కల్పించి ఎలక్ట్రిక్ స్కూటర్లు, ఆటోలను అందించారు. తొలి దశలో భాగంగా విశాఖపట్నం, విజయవాడ, నెల్లూరు, గుంటూరు సహా తొమ్మిది నగరాల్లో 1,003 కుటుంబాలకు వాహనాలు అందజేశారు.

ఈ పథకంలో భాగంగా ర్యాపిడో సైతం తన వంతు సహకారం అందించింది. కొత్తగా చేరిన మహిళా డ్రైవర్లకు మూడు నుంచి నాలుగు నెలల వరకు ప్లాట్‌ఫామ్ ఫీజులో మినహాయింపు ఇవ్వడంతో పాటు, తొలి ఏడాది పాటు వారి ఈఎంఐలో నెలకు రూ.1,000 అందిస్తోంది. ప్రభుత్వం కూడా స్కూటర్‌కు రూ.12,300, ఆటోకు రూ.36,000 వరకు సబ్సిడీ ఇస్తుండటంతో మహిళలపై ఆర్థిక భారం తగ్గింది.

**మూడు నెలల్లోనే అద్భుత ఫలితాలు**

ఈ పథకం ద్వారా ర్యాపిడోలో చేరిన మహిళలు కేవలం మూడు నెలల కాలంలో (మే, జూన్, జూలై) 45 వేల రైడ్లు పూర్తి చేసి సుమారు రూ.35 లక్షల ఆదాయం సంపాదించారు. విజయవాడకు చెందిన గ్లోరీ మంజు, మాధవి, భవాని వంటి ఎందరో మహిళలు ఈ పథకంతో నెలకు రూ.10,000 నుంచి రూ.16,000 వరకు సంపాదిస్తూ తమ కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్నారు. ఇంటి పనులు ముగించుకుని మిగిలిన సమయంలో పనిచేస్తూ ఆర్థిక స్వాతంత్ర్యం పొందడం ఎంతో ఆనందాన్నిస్తోందని వారు చెబుతున్నారు. ఈ విజయాలను స్ఫూర్తిగా తీసుకుని, వచ్చే ఏడాదిలో మరో 4,800 మంది మహిళలకు ఈ పథకాన్ని విస్తరించాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

# ప్రతీ నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి

ఇది అమలైతే 5.02 కోట్ల మందికి ప్రయోజనం కలుగుతుందని అధికారులు తెలిపారు.

ప్రతీ నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి

ప్రతీ నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రిని నిర్మించేలా కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. మార్కాపురం, మదనపల్లి, పులివెందుల, ఆదోనిలో నిర్మిస్తున్న మెడికల్ కాలేజీల పురోగతిపైనా చర్చించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ప్రతి వెయ్యి మంది జనాభాకు 2.24 బెడ్స్ ఉండగా, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ నిర్దేశకాల ప్రకారం 3 బెడ్లు ఉండాలని సూచించిందని అన్నారు. దీనిప్రకారం రాష్ట్రంలో మరో 12,756 పడకలు అందుబాటులోకి తేవాల్సి ఉందని.... దీనిపై సమగ్ర అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

**ఆరోగ్య సూత్రాలు పాటించేలా అవగాహన**

వివిధ వ్యాధులతో చికిత్స పొందేందుకు ఆసుపలకు రావడం కన్నా... అనారోగ్యం పాలవ్వకుండా ముందగానే జాగ్రత్తపడేలా, ప్రజలంతా ఆరోగ్య సూత్రాలు పాటించేలా అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి అధికారులకు చెప్పారు. ఇందుకోసం యోగా, నేచురోపతిని ప్రమోట్ చేసేలా 'యోగా ప్రచార పరిషత్' ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. 3 రీజనల్ స్టడీ సెంటర్లలో 64 మంది సభ్యులను నియమించేందుకు అనుమతించారు. అమరావతి పరిధిలో నేచురోపతి యూనివర్సిటీ ఏర్పాటుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు

**45 రోజుల్లోగా కుప్పంలో ఉచిత వైద్య పరీక్షలు**

రాష్ట్రంలో ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ రూపొందించే క్రమంలో తలపెట్టిన ఉచిత వైద్య పరీక్షల పైలెట్ ప్రాజెక్టును కుప్పం నియోజకవర్గంలో 45 రోజుల్లోగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. కుప్పం నియోజకవర్గంలోని కుప్పం, శాంతిపురం, రామకుప్పంతో పాటు మరిన్ని ల్యాబ్ టెస్టింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, అలాగే శాంపిల్ కలెక్షన్ టీమ్‌లు పెంచాలని స్పష్టం చేశారు.

ప్రతీ గ్రామానికి 'ఆరోగ్య రథం'

'ఆరోగ్యం రథం'తో ప్రతీ పల్లెలోనూ మొబైల్ వైద్యసేవలు అందించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. 108 వాహనాల సిబ్బందికి యూనిఫామ్ అమలు చేయాలని నిర్దేశించారు. మరోవైపు ఎన్టీఆర్ బేబీ కిట్స్ పథకాన్ని అమలు చేసేందుకు అధికారులు తీసుకొచ్చిన పలురకాల కిట్స్‌ను ముఖ్యమంత్రి పరిశీలించారు. బేబీ కిట్స్ పథకం త్వరలోనే అమలుచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**మోడల్ ఇంక్లూజివ్ సిటీగా అమరావతి**

పెర్కిన్స్ ఇండియా - ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ భాగస్వామ్యంతో అమరావతిలో 'మోడల్ ఇన్‌క్లూజివ్ సిటీ' ఏర్పాటుకు ముందుకొచ్చాయి. దీనిపై ఆ సంస్థల ప్రతినిధులు ముఖ్యమంత్రిని కలిసి ప్రజెంటేషన్ ఇచ్చారు. ఐక్యరాజ్యసమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా సమగ్ర విద్య, సమాన హక్కులు, అందరికీ అందుబాటులో మౌలిక వసతులను సృష్టించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు. బారియర్ ఫ్రీ పబ్లిక్ ప్లేస్, ఇన్‌క్లూజివ్ రోడ్ డిజైన్, అందరికీ అందుబాటులో ఉండేలా ప్రజా రవాణా సౌకర్యాలు రూపకల్పన, డిజిటల్ స్మార్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి, ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ మోడల్ స్కూల్ ప్రోగ్రామ్స్ ద్వారా ప్రతి పిల్లవాడు తన సహచరులతో సమానంగా నేర్చుకునే వాతావరణం కల్పించడం, ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమాలు వంటివి చేస్తామని చెప్పారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో రావాలని సూచించారు.

# జిల్లాలో మీరే కమాండర్లు

క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడంలో క్రియాశీలక పాత్ర పోషించాలని ఆయన దిశానిర్దేశం చేశారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులతో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు లేళ్ళ అప్పిరెడ్డి, పూడి శ్రీహరి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు టీజేఆర్ సుధాకర్ బాబు, లీగల్ సెల్ అధ్యక్షుడు ఎం. మనోహర్ రెడ్డి వంటి పలువురు కీలక నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, జిల్లా స్థాయిలో పార్టీకి ప్రధాన కార్యదర్శులే కమాండర్ల వంటి వారని అభివర్ణించారు. పార్టీ కల్పించిన ఈ అవకాశాన్ని ఒక సవాలుగా స్వీకరించి, తమ శక్తి సామర్థ్యాలను నిరూపించుకోవాలని ఆయన కోరారు. వైసీపీ ఎప్పుడూ ప్రజాపక్షమే అనే విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని చెప్పారు. మండల స్థాయి నుంచి బలమైన నాయకత్వం ఉంటేనే ఆశించిన ఫలితాలు వస్తాయని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజల పక్షాన నిలబడాలని, వారి గొంతుకగా మారి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని దిశానిర్దేశం చేశారు. మనమంతా ఒక బలమైన వ్యవస్థగా రూపుదిద్దుకోవాలని... ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని సూచించారు.

# మోసం చేయడంలో ఇద్దరూ ఇద్దదే

**● తెలంగాణ భవన్‌లో కెటిఆర్ విమర్శలు**

హైదరాబాద్,ఆగస్ట్25(ఆర్ఎన్ఎ): దేశంలో ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ప్రధాని మోదీ, తెలంగాణలో రెండు లక్షల ఉద్యోగాలని సీఎం రేవంత్‌రెడ్డి నిరుద్యోగులను మోసం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ధ్వజమెత్తారు. పేదల ఖాతాల్లో రూ.15లక్షలు వేస్తామని మోదీ.. రైతు భరోసా కింద రూ.15 వేలు ఇస్తామని రేవంత్ చెప్పి మాట తప్పారని విమర్శించారు. ఇద్దరూ కలిసి ఒక్క హామీని కూడా ఎందుకు అమలు చేయలేదని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. తెలంగాణ భవన్‌లో ఆర్మూర్ నేలను ఉద్దేశించి కెటిఆర్ మాట్లాడారు. బడే భాయ్, చోటే భాయ్ ఇద్దరూ కలిసి పనిచేస్తున్నారని , ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ , సీఎం రేవంత్‌రెడ్డి కలిసి ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీని ఆటలో అరటిపండుగా మార్చారని ఎద్దేవా చేశారు. పెద్ద మోదీ, చిన్న మోదీ ఒకే రకంగా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఇద్దరూ కలిసి రాహుల్‌కు పెద్ద షాక్ ఇవ్వటం ఖాయమని జోస్యం చెప్పారు. ఉస్మానియాలో రేవంత్ రెడ్డి, కేసీఆర్ ప్రభుత్వం పునాది వేసిన భవనాలను ప్రారంభించారు. రేవంత్ రెడ్డి వికృత మాటలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. గత ముఖ్యమంత్రులతో పోల్చి చూస్తూ ప్రజలు రేవంత్ రెడ్డిని బండ బూతులు తిడుతున్నారు. రేవంత్ రెడ్డి జేబులో కత్తెర పెట్టుకొని తిరుగుతున్నారు. మా ప్రభుత్వం నిర్మించిన భవనాలకు రిబ్బన్ కట్ చేయడానికి తాపత్రయ పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రానికి ద్రోహం చేసిన పార్టీలు కాంగ్రెస్, బీజేపీ. రెండూ దొందూ దొందే. పెట్టు-బడులు, పరిశ్రమలు, విభజన హామీలు - అన్నింటిలోనూ బీజేపీ తెలంగాణకు మోసం చేసింది' అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత, ఎన్నికల హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తోంది. 20 నెలల కాంగ్రెస్ పాలన నచ్చకుంటే, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేయాలి. కాళేశ్వరం ప్రాజెక్టుకు అవసరమైన మరమ్మతులు ఈ ప్రభుత్వం చేయించడం లేదు. మోదీ, చంద్రబాబు ఆదేశాల మేరకు గోదావరి నీళ్లను దిగువకు పంపించేందుకు రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారు. గోదావరి నీళ్లు బకనకచెర్ల ప్రాజెక్టుకు, అక్కడి నుంచి తమిళనాడుకు వెళ్లాలని బీజేపీ ప్రభుత్వం రేవంత్‌కు ఆదేశాలిచ్చింది. అందుకే రేవంత్ కాళేశ్వరం ప్రాజెక్టుపై పగ పట్టారు. మోదీకి, రేవంత్‌కి అనేక పోలికలు ఉన్నాయి. కాంగ్రెస్ పాలన వల్లే తెలంగాణలో యూరియా సంక్షోభం వచ్చింది. ఒకవైపు యూరియా సంక్షోభం ఉంటే, రేవంత్ రెడ్డి సినిమా వాళ్లతో మీటింగ్ పెట్టు-కున్నారు. రేవంత్‌పై మాట పడకుండా బీజేపీ కాపాడుతోందని మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

# గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్

## చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయం

అమరావతి**ఆగస్టు 25 (రిపబ్లిక్ న్యూస్)** వినాయక చవితి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పండుగను పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా గణేష్ ఉత్సవ మండపాలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. వినాయక చవితి ఉత్సవ విగ్రహాలు ఏర్పాటు- చేసే ప్రాంతాల్లో పందిళ్లకు ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పించాలని పలువురు నిర్వాహకులు మంత్రి నారా లోకేష్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో మంత్రి లోకేష్ మాట్లాడారు. ఏపీ వ్యాప్తంగా ఈ ఏడాది సుమారు 15వేల గణేష్ విగ్రహాలను ఏర్పాటు- చేస్తున్నారు. గణేష్ ఉత్సవ పందిళ్లకు ఉచిత విద్యుత్ అందించడానికి రూ.25 కోట్లు- ఖర్చు అవుతుంది. ఈ భారం మొత్తాన్ని ఏపీ ప్రభుత్వం భరించాల్సి ఉంది. ఏపీలోని కోట్లాది మంది గణేష్ భక్తుల సౌలభ్యం దృష్ట్యా ఉచిత విద్యుత్ అందించేలా చూడాలని మంత్రి లోకేష్ వినతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. ఈ మేరకు ప్రత్యేకంగా జీవో విడుదలకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే విజయదశమి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు- చేసే దుర్గాదేవి మండపాలకు కూడా ఉచిత విద్యుత్ ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఉత్సవ మండపాలకు ఉచిత విద్యుత్ అందించడానికి రూ. 25 కోట్ల ఖర్చును ప్రభుత్వం భరించాల్సి ఉంటుంది. రాష్ట్రంలోని కోట్లాది గణేశ్ భక్తుల సౌలభ్యం దృష్ట్యా ఉచిత విద్యుత్ అందించేలా చూడాలని మంత్రి లోకేశ్ చేసిన వినతిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు.

-----------

# సంకటంగా సుంకాలు

## అమెరికా 50 శాతం సుంకాలు..

## .నేడు పీఎంవోలో కీలక సమావేశం

**ఆగస్టు 25 (రిపబ్లిక్ న్యూస్)**

భారతదేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై అమెరికా సుంకాలను రెట్టింపు చేసింది. ఈ నూతన సుంకాలు ఈ బుధవారం నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ నేపథ్యంలో, తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్న ఎగుమతిదారులకు అండగా నిలిచేందుకు భారత ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ విషయంపై చర్చించేందుకు ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంవో)నేడు అంటే ఆగస్టు 26న, ఉన్నతస్థాయి సమావేశాన్ని నిర్వహించనుంది.

అమెరికా మార్కెట్లోకి వెళ్లే భారతీయ వస్తువులపై ప్రస్తుతం ఉన్న 25 శాతం సుంకాన్ని 50 శాతానికి పెంచుతున్నట్లు వాషింగ్టన్ ప్రకటించింది. ఇదివరకే ఉన్న సుంకాలను భరించలేక, లాభాలు తగ్గిపోయి అంతర్జాతీయ మార్కెట్లో పోటీపడలేకపోతున్నామని ఎగుమతిదారులు వాణిజ్య మంత్రిత్వ శాఖకు విన్నవించారు. ఇప్పుడు ఈ భారం రెట్టింపు కావడంతో వారి పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. ఈ సమావేశానికి ప్రధానమంత్రి ముఖ్య కార్యదర్శి అధ్యక్షత వహించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఎగుమతిదారులకు ఊరట కల్పించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఈ సమావేశంలో చర్చిస్తారు. కరోనా సమయంలో ప్రవేశపెట్టిన ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారెంటీ స్కీమ్ తరహాలో ఒక పథకాన్ని తీసుకురావాలని ఎగుమతిదారులు కోరుతున్నారు. అయితే, అందరికీ ఒకే తరహా సాయం అందించడం కంటే, తీవ్రంగా నష్టపోతున్న కొన్ని ప్రత్యేక రంగాలను గుర్తించి వాటికి నేరుగా సాయం చేయడమే మేలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. క్లస్టర్ల వారీగా వర్కింగ్ క్యాపిటల్ ఫండ్స్ ఏర్పాటు చేసే ఆలోచన కూడా పరిశీలనలో ఉంది. "చిన్న సంస్థలకు ఆస్తుల హామీతో కూడిన రుణ సదుపాయాలు కల్పిస్తే ప్రయోజనకరంగా ఉంటుందని మైక్రో పరిశ్రమల ప్రతినిధులు అభిప్రాయపడ్డారు" అని ఓ అధికారి తెలిపారు. విదేశీ మార్కెట్లలో వచ్చే మార్పుల వల్ల ఎక్కువగా నష్టపోయే చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ఆదుకోవడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అధికారులు స్పష్టం చేశారు. మంగళవారం జరగనున్న సమావేశంలో భారత ప్రభుత్వం తీసుకోబోయే సహాయక చర్యలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# ఉస్మానియాను స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్‌లా అభివృద్ధి చేద్దాం

ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, వేం నరేందర్‌రెడ్డి, కోదండరామ్, ఓయూ వీసీ కుమార్ తదితరులు పాల్గొన్నారు. సోమవారం ఉస్మానియా యూనివర్సిటీని సందర్శించిన సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. కొందరు వ్యక్తులు.. ఉస్మానియా యూనివర్సిటీని కాలగర్భంలో కలపాలని చూశారని మండిపడ్డారు. కానీ ఓయూకు పూర్వ వైభవం తీసుకురావాలని తాము నిర్ణయం తీసుకున్నామని వివరించారు. ఆ క్రమంలో 108 ఏళ్ల చరిత్ర కలిగిన వర్సిటీకి దళితుడిని వీసీ చేసి చూపించామన్నారు. దేశానికి యువ నాయకత్వం అవసరమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమానికి పురిటి గడ్డ ఉస్మానియా వర్సిటీనేనని గుర్తు చేశారు. యూనివర్సిటీలు సమస్యలపై చర్చలకే కాదు..సైద్ధాంతిక అంశాలకు వేదిక సైతం కావాలని ఆయన ఆకాంక్షించారు. సామాజిక, సాంకేతిక అంశాలపై చర్చలు జరపాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. 1938 సాయుధ రైతాంగ పోరాటానికి ఊపిరిలూదిన గడ్డ ఇది.. దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన శివరాజ్ పాటిల్, పీవీ నర్సింహారావు ఈ యూనివర్సిటీ విద్యార్థులే.. ఉత్తమ పార్లమెంటే రియన్‌గా గుర్తింపు పొందిన జైపాల్ రెడ్డి ఈ యూనివర్సిటీ విద్యార్థినే.. తెలంగాణ నలుమూలలా ఏ సమస్య వచ్చినా మొదట చర్చ జరిగేది యూనివర్సిటీలోనే..అని అన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారిది ఉస్మానియా యూనివర్సిటీనే.. యాదయ్య, ఇషాన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి రాష్ట్ర సాధనలో సమిధలయ్యారు.. ఎంతో మంది మేధావులను అందించిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీది.. గత పదేళ్ల పాలనలో ఉస్మానియా యూనివర్సిటీని నిర్వీర్యం చేసే కుట్ర జరిగింది.. ఉస్మానియా యూనివర్సిటీకి పూర్వ వైభవం తీసుకురావాలని మేం ఆలోచన చేశాం.. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని యూనివర్సిటీలకు వీసీలను నియమించాం.. చదువుకుని చైతన్యం ఉన్న వారిని వీసీలుగా నియమించాం.. తెలంగాణ సమాజాన్ని చైతన్యపరిచే మేధా సంపత్తిని ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఆశిస్తున్నాం.. అన్నారు. దేశానికి యువ నాయకత్వం అవసరం.. దేశంలో 60 శాతం జనాభా 35 ఏళ్ల లోపు వారే.. ఇది మన దేశ సంపద.. 21 ఏళ్ల వయసులో దేశానికి సేవలంది

స్తున్నప్పుడు.. 21 ఏళ్ల యువకులు శాసన సభలో ఎందుకు అడుగుపెట్టకూడదు?.. తెలంగాణలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే ఆవేదన కలుగుతోంది.. యువతను గంజాయి, డ్రగ్స్ వ్యసనాలు పట్టి పీడిస్తున్నాయి.. గంజాయి, డ్రగ్స్ యువతను నిర్వీర్యం చేస్తున్నాయి.. ఆ వ్యసనాల నుంచి యువతను బయటపడేలా చేయాలి.. చదువు, చైతన్యం ఉంటేనే సమాజంలో రాణిస్తారు.. నా దగ్గర పంచడానికి భూములు లేవు, ఖజానా లేదు మీకు నేను ఇవ్వగలిగింది విద్య ఒక్కటే.. అన్నారు. మీ తలరాతలు మార్చేది చదువొక్కటే.. చదువు ఒక్కటే మిమ్మల్ని ధనవంతుల్ని చేస్తుంది, గుణవంతులను చేస్తుంది.. పేదరికం మాకు కొత్త కాదు.. ఆ పేదరికాన్ని చూసి వచ్చినవాళ్ళం.. పేదరికాన్ని పారద్రోలడం మాకంటే ఎక్కువ ఎవరికీ తెలియదు.. యూనివర్సిటీ అభివృద్ధి అధ్యయనానికి ఇంజనీర్స్ కమిటీ వేయాలని అధికారులను ఆదేశిస్తున్నా.. ఉస్మానియా యూనివర్సిటీని స్టాన్ ఫర్డ్, ఆక్స్ ఫర్డ్ స్థాయిలో తీర్చిదిద్దుతాం.. ఉస్మానియా యూనివర్సిటీ చరిత్రకు నిలువెత్తు సాక్షిగా నిలవాలి.. ఉస్మానియా యూనివర్సిటీ- లేకపోతే తెలంగాణ రాష్ట్రమే లేదు.. యూనివర్సిటీ- అభివృద్ధికి ఏం కావాలో అడగండి.. అంచనాలు తయారు చేసి ఇవ్వండి..అని అన్నారు. మళ్లీ యూనివర్సిటీకి వస్తా.. ఆర్ట్స్ కాలేజీ వద్ద మీటింగ్ పెట్టి నిధులు మంజూరు చేస్తా..పోలీసులకు నేను ఆదేశిస్తున్నా.. ఆ రోజు యూనివర్సిటీ లో ఒక్క పోలీస్ కనిపించొద్దు.. నిరసన తెలిపే వారిని నిరసన తెలపనివ్వండి.. నేను రావొద్దని అడ్డుకునే వారికి సమాధానం చెప్పే చిత్తశుద్ధి నాకుంది.. కొంతమంది రాజకీయ నాయకులకు పదవులు పోయాయన్న ఆవేదన ఉంటుంది.. వాళ్ల కొడుకులను ఏదో చేద్దామనుకుంటే ఏదో అవుతున్నారని బాధ ఉంటది..

# సంకల్ప శక్తితో పురోగతి సాధ్యం.

## ఆర్ జి యమ్, విద్య సంస్థల అధినేత డాక్టర్,మిద్దె శాంతి రాముడు.

## మొదటి బి.టెక్ విద్యార్థుల కోసం ఓరియంటేషన్ ప్రోగ్రామ్ (బ్యాచ్ 2025) నిర్వహించబడింది.

**పాణ్యం, ప్రతినిధి, ఆగస్టు,25,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
స్థానిక మండలం2లోని శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల 2025 బ్యాచ్‌లోని మొదటి సంవత్సరం బి.టెక్ విద్యార్థులను స్వాగతించడానికి ఒక గొప్ప ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌ను నిర్వహించింది,విద్యా ప్రయాణానికి నాంది పలికింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు మరియు ప్రముఖులతో కలిసి పాల్గొన్నారు.

డాక్టర్ మిద్దె,శాంతిరాముడు కళాశాల దార్శనికత మరియు లక్ష్యాన్ని నొక్కి చెబుతూ స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేశారు. “సంకల్ప శక్తితో పురోగతి మొదటి బి.టెక్ విద్యార్థుల కోసం ఓరియంటేషన్ ప్రోగ్రామ్ (బ్యాచ్ 2025) నిర్వహించబడింది





శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల 2025 బ్యాచ్‌లోని మొదటి సంవత్సరం బి.టెక్ విద్యార్థులను స్వాగతించడానికి ఒక గొప్ప ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌ను నిర్వహించింది, ఇది వారి విద్యా ప్రయాణానికి నాంది పలికింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు, అధ్యాపకులు మరియు ప్రముఖులతో కలిసి పాల్గొన్నారు.

సంస్థ ఛైర్మన్ డాక్టర్ మిద్దె,శాంతిరాముడు కళాశాల దార్శనికత మరియు లక్ష్యాన్ని నొక్కి చెబుతూ స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేశారు. “సంకల్ప శక్తితో పురోగతి సాధ్యమవుతుంది” అని ఆయన పేర్కొన్నారు మరియు విద్యార్థులు రాణించాలనే దృఢ సంకల్పాన్ని పెంపొందించుకోవడానికి ప్రేరేపించారు. సాంకేతిక నైపుణ్యం మరియు మానవ విలువల మధ్య సమతుల్యతను సాధించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన హైలైట్ చేశారు, వారి తల్లిదండ్రులను గౌరవించాలని, నిజాయితీగా ఉండాలని మరియు వారి విద్యా కార్యకలాపాలతో పాటు సమగ్రతను పెంపొందించుకోవాలని కోరారు. సాంకేతిక పరిజ్ఞానం రైతులకు చేరుకోవాలి, తద్వారా తక్కువ పురుగుమందులతో ఎక్కువ ఉత్పత్తి పొందవచ్చు అని ఆయన పేర్కొన్నారు

కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి. సుబ్రమణ్యం తల్లిదండ్రులతో సంభాషించారు మరియు పాఠ్యాంశాలు, సహపాఠ్యాంశాలు మరియు పాఠ్యేతర కార్యకలాపాల గురించి విలువైన అంతర్దృష్టులను పంచుకున్నారు. రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లకు విద్యార్థులను సిద్ధం చేసే శిక్షణా కార్యక్రమాలలో స్థిరంగా పాల్గొనవలసిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు మరియు ఆవిష్కరణ మరియు సృజనాత్మకతను బలోపేతం చేసే పరిశోధన కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనమని వారిని ప్రోత్సహించారు.

విభాగాధిపతులు కూడా సమావేశంలో ప్రసంగించారు. బేసిక్ సైన్సెస్ హెచ్‌ఓడీ డాక్టర్ బి. శేషయ్య క్రమశిక్షణ మరియు సమగ్ర అభివృద్ధి యొక్క ప్రాముఖ్యతపై మాట్లాడారు. దీర్ఘకాలిక లక్ష్యాలను సాధించడానికి నైపుణ్య అభివృద్ధి మరియు స్థిరత్వం యొక్క అవసరాన్ని సిఎస్ఇ హెచ్‌ఓడీ డాక్టర్ ఫరూక్ హైలైట్ చేశారు. డేటా సైన్స్ హెచ్‌ఓడీ డాక్టర్ రమా దేవి, జీవితంలో సానుకూలత మరియు విజయవంతమైన కెరీర్‌కు క్రమశిక్షణను కీలక అంశాలుగా నొక్కి చెప్పారు. ఇసిఇ హెచ్‌ఓడీ డాక్టర్ వై. మల్లికార్జున, సెమీకండక్టర్ పరిశ్రమలో ఉన్న విస్తారమైన అవకాశాలను వివరించారు మరియు సంబంధిత సాంకేతిక నైపుణ్యాలతో తమను తాము సన్నద్ధం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఏ ఐ యం ల్, హెచ్‌ఓడీ డేవిడ్, విద్యార్థుల జ్ఞానం మరియు ఆచరణాత్మక అనుభవాన్ని పెంపొందించడంలో వర్క్‌షాప్‌లు మరియు శిక్షణా కార్యక్రమాల ప్రాముఖ్యతను చర్చించారు. ఈఈఈ విభాగం హెడ్ డాక్టర్ వై. వీరేష్ ఈ రంగంలో రాబోయే అవకాశాలు మరియు సవాళ్లపై మాట్లాడారు. వివిధ ఐ ఇ ఇ ఇ,ఈవెంట్‌లు మరియు సాంకేతిక రంగంలో దాని ప్రాముఖ్యతపై ఆయన మాట్లాడారు.

విద్యార్థి వ్యవహారాల డీన్ లావణ్య, కెరీర్ అభివృద్ధిలో, ముఖ్యంగా నియామక ప్రక్రియలలో కమ్యూనికేషన్ నైపుణ్యాల ప్రాముఖ్యతపై దృష్టి సారించారు. కళాశాల నిర్వహించే జాతీయ మరియు రాష్ట్ర స్థాయి కార్యక్రమాలు విద్యార్థులు ప్రతిభను ప్రదర్శించడానికి మరియు వ్యక్తిగత వృద్ధిని పెంపొందించుకోవడానికి వేదికలను ఎలా అందిస్తాయని కూడా ఆమె వివరించారు. బ్రిటిష్ కౌన్సిల్‌తో సంస్థ యొక్క అవగాహన ఒప్పందాన్ని ఆమె మరింత హైలైట్ చేసింది, ఇది విద్యార్థులు భాషా ప్రావీణ్యం యొక్క ప్రపంచ ప్రమాణాలను పొందడంలో సహాయపడుతుంది.

ఆర్ అండ్ డి డీన్ డాక్టర్ సౌమ్య, సంస్థ యొక్క ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐ ఐ సి) కింద నిర్వహించబడిన వివిధ పరిశోధన కార్యకలాపాలపై వెలుగునిచ్చింది మరియు విద్యార్థులు వినూత్న ప్రాజెక్టులలో తమను తాము పాల్గొనమని ప్రోత్సహించారు.

తల్లిదండ్రులు మరియు విద్యార్థులు తమ కృతజ్ఞతను వ్యక్తం చేశారు, సమగ్ర అభివృద్ధికి సహాయక వాతావరణాన్ని సృష్టించడానికి సంస్థ చేస్తున్న ప్రయత్నాలను అభినందిస్తున్నారు. విద్యావేత్తలు, క్రీడలు, సాంస్కృతిక మరియు సహపాఠ్య కార్యకలాపాలలో అత్యుత్తమ ప్రదర్శనకారులను పతకాలు, నగదు బహుమతులు మరియు ధృవపత్రాలతో గుర్తించారు. ప్రతి బ్రాంచ్ నుండి అకడమిక్ టాపర్‌లను ప్రత్యేకంగా ప్రశంసా చిహ్నంగా పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్‌లతో సత్కరించారు.

విద్యార్థులు తమ ఆకాంక్షలను పంచుకున్న ఇంటరాక్టివ్ సెషన్‌తో కార్యక్రమం ముగిసింది, ఇది సంస్థలో వారి నాలుగు సంవత్సరాల ప్రయాణానికి ఆశాజనకమైన ప్రారంభాన్ని సూచిస్తుంది. సాధ్యమవుతుంది. అని ఆయన పేర్కొన్నారు మరియు విద్యార్థులు రాణించాలనే దృఢ సంకల్పాన్ని పెంపొందించుకోవడానికి ప్రేరేపించారు. సాంకేతిక నైపుణ్యం మరియు మానవ విలువల మధ్య సమతుల్యతను సాధించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన హైలైట్ చేశారు, వారి తల్లిదండ్రులను గౌరవించాలని, నిజాయితీగా ఉండాలని మరియు వారి విద్యా కార్యకలాపాలతో పాటు సమగ్రతను పెంపొందించుకోవాలని కోరారు. సాంకేతిక పరిజ్ఞానం రైతులకు చేరుకోవాలి, తద్వారా తక్కువ పురుగుమందులతో ఎక్కువ ఉత్పత్తి పొందవచ్చు అని ఆయన పేర్కొన్నారు,

కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి. సుబ్రమణ్యం తల్లిదండ్రులతో సంభాషించారు మరియు పాఠ్యాంశాలు, సహ పాఠ్యాంశాలు మరియు పాఠ్యేతర కార్యకలాపాల గురించి విలువైన అంతర్దృష్టులను పంచుకున్నారు. రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లకు విద్యార్థులను సిద్ధం చేసే శిక్షణా కార్యక్రమాలలో స్థిరంగా పాల్గొనవలసిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు మరియు ఆవిష్కరణ మరియు సృజనాత్మకతను బలోపేతం చేసే పరిశోధన కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనమని వారిని ప్రోత్సహించారు.

విభాగాధిపతులు కూడా సమావేశంలో ప్రసంగించారు. బేసిక్ సైన్సెస్ హెచ్‌ఓడీ డాక్టర్ బి. శేషయ్య క్రమశిక్షణ మరియు సమగ్ర అభివృద్ధి యొక్క ప్రాముఖ్యతపై మాట్లాడారు. దీర్ఘకాలిక లక్ష్యాలను సాధించడానికి నైపుణ్య అభివృద్ధి మరియు స్థిరత్వం యొక్క అవసరాన్ని సిఎస్ఇ హెచ్‌ఓడీ డాక్టర్ ఫరూక్ హైలైట్ చేశారు. డేటా సైన్స్ హెచ్‌ఓడీ డాక్టర్ రమా దేవి, జీవితంలో సానుకూలత మరియు విజయవంతమైన కెరీర్‌కు క్రమశిక్షణను కీలక అంశాలుగా నొక్కి చెప్పారు. ఇసిఇ హెచ్‌ఓడీ డాక్టర్ వై. మల్లికార్జున, సెమీకండక్టర్ పరిశ్రమలో ఉన్న విస్తారమైన అవకాశాలను వివరించారు మరియు సంబంధిత సాంకేతిక నైపుణ్యాలతో తమను తాము సన్నద్ధం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఏఐ యమ్ ల్ ,హెచ్‌ఓడీ డేవిడ్, విద్యార్థుల జ్ఞానం మరియు ఆచరణాత్మక అనుభవాన్ని పెంపొందించడంలో వర్క్‌షాప్‌లు మరియు శిక్షణా కార్యక్రమాల ప్రాముఖ్యతను చర్చించారు. ఈఈఈ విభాగం హెడ్ డాక్టర్ వై. వీరేష్ ఈ రంగంలో రాబోయే అవకాశాలు మరియు సవాళ్లపై మాట్లాడారు. వివిధ ఐఇ ఇ ఇ,ఈవెంట్‌లు మరియు సాంకేతిక రంగంలో దాని ప్రాముఖ్యతపై ఆయన మాట్లాడారు.విద్యార్థి వ్యవహారాల డీన్ లావణ్య, కెరీర్ అభివృద్ధిలో, ముఖ్యంగా నియామక ప్రక్రియలలో కమ్యూనికేషన్ నైపుణ్యాల ప్రాముఖ్యతపై దృష్టి సారించారు. కళాశాల నిర్వహించే జాతీయ మరియు రాష్ట్ర స్థాయి కార్యక్రమాలు విద్యార్థులు ప్రతిభను ప్రదర్శించడానికి మరియు వ్యక్తిగత వృద్ధిని పెంపొందించుకోవడానికి వేదికలను ఎలా అందిస్తాయని కూడా ఆమె వివరించారు. బ్రిటిష్ కౌన్సిల్‌తో సంస్థ యొక్క అవగాహన ఒప్పందాన్ని ఆమె మరింత హైలైట్ చేసింది, ఇది విద్యార్థులు భాషా ప్రావీణ్యం యొక్క ప్రపంచ ప్రమాణాలను పొందడంలో సహాయపడుతుంది.ఆర్ అండ్ డి డీన్ డాక్టర్ సౌమ్య, సంస్థ యొక్క ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐ ఐ సి) కింద నిర్వహించబడిన వివిధ పరిశోధన కార్యకలాపాలపై వెలుగునిచ్చింది మరియు విద్యార్థులు వినూత్న ప్రాజెక్టులలో తమను తాము పాల్గొనమని ప్రోత్సహించారు.

తల్లిదండ్రులు మరియు విద్యార్థులు తమ కృతజ్ఞతను వ్యక్తం చేశారు, సమగ్ర అభివృద్ధికి సహాయక వాతావరణాన్ని సృష్టించడానికి సంస్థ చేస్తున్న ప్రయత్నాలను అభినందిస్తున్నారు. విద్యావేత్తలు, క్రీడలు, సాంస్కృతిక మరియు సహ-పాఠ్య కార్యకలాపాలలో అత్యుత్తమ ప్రదర్శనకారులను పతకాలు, నగదు బహుమతులు మరియు ధృవపత్రాలతో గుర్తించారు. ప్రతి బ్రాంచ్ నుండి అకడమిక్ టాపర్‌లను ప్రత్యేకంగా ప్రశంసా చిహ్నంగా పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్‌లతో సత్కరించారు.

విద్యార్థులు తమ ఆకాంక్షలను పంచుకున్న ఇంటరాక్టివ్ సెషన్‌తో కార్యక్రమం ముగిసింది, ఇది సంస్థలో వారి నాలుగు సంవత్సరాల ప్రయాణానికి ఆశాజనకమైన ప్రారంభాన్ని సూచిస్తుంది.

# దళితుల భూములలో కంది పంటను నాశనం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**ఓర్వకల్లు ప్రతినిధి, ఆగస్టు 25, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
సోమవారంనాడు ఓర్వకల్లు మండల తాసిల్దార్ కార్యాలయం ముందు నన్నూరు దళిత రైతులతో కలిసి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి ఎస్ మధుసూదన్ నిరసన తెలియజేసి తాసిల్దార్ విద్యాసాగర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామంలోని 12 92 సర్వే నంబర్లో 70 సంవత్సరాలుగా దళితులు భూములు సాగు చేసుకుంటూ జీవనం పొందుతున్నారని ఆ భూములకు 2008 వ సంవత్సరం లో ప్రభుత్వం వారిని పేదవాలుగా గుర్తించి పట్టా పాస్ పుస్తకాలు మంజూరు చేసిందని అలాంటి భూములలో వేసిన కంది పంటను రెండుసార్లు డాక్టర్లతో జెసిబి లతో నాశనం చేయడం దుర్మార్గమైన చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు ఈ భూములను ఆగటు లక్ష్మీదేవికి 1,63 సెంట్లు ఆగస్టు శంకరమ్మ కు 1,43 సెంట్లు బొల్లవరం బాలమ్మకు 3,30 సెంట్లు వాళ్ల పెద్దల నుండి వచ్చిన భూమిని ఎన్నో కష్టాలు





అనుభవించి ముళ్ళ పొదలు తొలగించి చదును చేసుకుని భూమిని సాగులోకి తెచ్చి జీవనం పొందుతున్నారని అన్నారు, అలాంటి భూములను ఇష్టారాజ్యంగా బయటి వ్యక్తులను తోలుకొని వచ్చి రైతులను భయభ్రాంతులకు గురిచేసి బెదిరించి పంటలు నాశనం చేయడం తగదని విమర్శించారు, ఇప్పటికే పది రోజులు అయిపోయినా పోలీసు అధికారులు కానీ రెవిన్యూ అధికారులు కానీ ఏమాత్రం స్పందించకపోవడం దళితుల పట్ల వారికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటని ప్రశ్నించారు, ఇప్పటికైనా ప్రభుత్వం ఉన్నత అధికారులు పోలీసు అధికారులు స్పందించి తక్షణమే దళిత రైతుల భూముల పంటలను నాశనం చేసిన వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆ భూములను సర్వే చేసి రైతుల పేర్లతో ఆన్లైన్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు, లేని పక్షంలో మహిళా దళితులు మాకు ఆత్మహత్యలే శరణ్య మని వాపోతున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో శివకుమార్, రామచంద్రుడు, వంశీ, గిరిబాబు బాధ్యత రైతులు తదితరులు పాల్గొన్నారు

# ఇంజనీరింగ్ విద్యార్థికి సంపూర్ణ నైపుణ్యం అవసరం

## ఆమ్ డాక్స్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఈ. ఎస్. చక్రవర్తి

**కర్నూలు, ప్రతినిధి ఆగస్టు 25 (రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు నగరంలోని అటానమస్ కళాశాలలు జి. పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాల,మరియు రవీంద్ర మహిళా ఇంజనీరింగ్ కళాశాలలు సంయుక్తంగా నిర్వహించిన ప్రథమ బి.టెక్, ఎంబిఏ ఓరియంటేషన్ ప్రోగ్రాం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్నో వేల మందికి స్ఫూర్తి ప్రధాతఅయిన ఆమ్ డాక్స్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఇ.ఎస్.చక్రవర్తి విచ్చేశారు. వీరు విద్యార్థులతో మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యుత్తమ కళాశాలలైన జి. పుల్లయ్య మరియు రవీంద్ర ఇంజనీరింగ్ కళాశాలలో అడ్మిషన్ పొందిన విద్యార్థులను అభినందించారు. ఇంజనీరింగ్ విద్యలోని అన్ని బ్రాంచీల విలీనము సరికొత్త ఆవిష్కరణలకు తెరదీస్తుందన్నారు. ఇంజనీరింగ్ విద్యలో కళాశాల యాజమాన్యములతోపాటు తల్లిదండ్రులుకూడా ముఖ్య భూమిక పోషించాలన్నారు. సమస్య పురాణం నైపుణ్యాన్ని పెంచుకోవాలన్నారు. గణిత శాస్త్రంతో పాటు గ్లోబల్ లాంగ్వేజ్ అయిన ఆంగ్ల భాష పై పట్టు సాధించి భావవ్యక్తీకరణ నైపుణ్యాలను పదును పెట్టాలని తెలిపారు. విద్యార్థులతోపాటు తల్లిదండ్రులకు,కళాశాల యాజమాన్యానికి కొన్ని బాధ్యతలను గుర్తు చేశారు. కళాశాల వ్యవస్థాపకులు జి.





పుల్లయ్య మాట్లాడుతూ మా కళాశాలలపై అపారమైన నమ్మకంతో ఇక్కడ చేరిన ప్రతి విద్యార్థికి శుభాకాంక్షలు తెలుపుతూ తల్లితండ్రులకు ధన్యవాదములు తెలియజేశారు. విద్యార్థులు తలచుకుంటే ఆకాశమే హద్దుగా చెలరేగి అసాధ్యాలను సైతం నైపుణ్యంతో ఛేదించగలరన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో అనుక్షిపను ప్రయోగించి వినాశనానికి కారణమవుతున్న మేధస్సును ఉపయోగించి సామాన్య ప్రజానీకానికి చేరువయ్యే విప్లవాత్మక మార్పులు తీసుకురావాలన్నారు. అనంతరం కళాశాలల ఛైర్మన్ జి.వి.ఎం మోహన్ కుమార్ గారు మాట్లాడుతూ నేడు చదువుతోపాటు సంస్కారం కూడా నేర్పించవలసిన గురుతర బాధ్యత మాపై ఉందన్నారు.ఏ విద్యార్థి అయితే చదువుతోపాటు పరిశోధనలపై దృష్టి సాగిస్తారో వారు కార్పోరేట్ కంపెనీల దృష్టిని ఆకర్షిస్తారన్నారు. మనము కంపెనీలను వెతుక్కుంటూ పోవడం కాదు,మనలను వెతుకుతూ కంపెనీలు రావాలి.ఇది కదా నిజమైన విద్యార్థి మేధస్సు అంటే. కావున మీరు మీ భావి జీవితానికి నేటి నుండే పునాదులు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఈవోలు జి.గోపీనాథ్, జి. వంశీధర్ ప్రిన్సిపాల్లు సి.శ్రీనివాసరావు, డాక్టర్ కే. ఈ శ్రీనివాసమూర్తి వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

# సివిల్ కానిస్టేబుల్ అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన

## కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 25)** : సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల నియామక ప్రక్రియలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ మైదానంలో ధ్రువీకరణ పత్రాల పరిశీలన జరిగిందని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం తెలిపారు. ఈ పరిశీలనకు మొత్తం 309 మంది సివిల్ కానిస్టేబుల్ అభ్యర్థులకు గాను 297 మంది హాజరయ్యారు.అభ్యర్థుల విద్యార్హత, కుల ధ్రువీకరణ పత్రం, స్థానికత సర్టిఫికేట్, స్పెషల్ కేటగిరి సర్టిఫికేట్ మరియు ఇతర అవసరమైన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి, అభ్యర్థుల వద్ద నుండి 3 సెట్ల అటెస్టేషన్ పత్రాలను తీసుకోవడం జరిగింది. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నారన్నారు. అభ్యర్థులు సమర్పించిన ధ్రువీకరణ పత్రాలన్నింటినీ సమగ్రంగా పరిశీలిస్తున్నారన్నారు. పత్రాల పరిశీలన అనంతరం అర్హత కలిగిన అభ్యర్దులను తదుపరి నియామక దశకు ఎంపిక చేస్తారన్నారు. అభ్యర్థులు తమ పత్రాలను సమర్పించడానికి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించామన్నారు. అభ్యర్దులకు ఏవైనా సందేహాలు ఉంటే అక్కడికక్కడే నివృత్తి చేశామన్నారు. రేపు (ఆగష్టు 26 వ తేదిన మంగళవారం) 334 మంది ఎపిఎస్పీ కానిస్టేబుల్ అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాల పరిశీలన ఉంటుందన్నారు. సివిల్ కానిస్టేబుళ్ల ధ్రువీకరణ పత్రాల పరిశీలనకు ఈ రోజు హాజరు కాని మిగిలిన 12 మంది అభ్యర్థులకు, ఏపిఎస్పీ అభ్యర్థులతో పాటు రేపు మాత్రమే అవకాశం కల్పించబడునని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ ధృవీకరణ పత్రాల పరిశీన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్ లు , ఏ ఆర్ డిస్పీ భాస్కర్ రావు, డీపీఓ ఏ ఓ ఎస్ .విజయలక్ష్మి,ఆర్ ఐ లు, సూపరింటెండ్ లు, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

## పెంచికలపాడు విశ్వ భారతి హాస్పిటల్ న్ని తనిఖీ చేసిన న్యాయమూర్తి





**కర్నూలు, ప్రతినిధి ఆగస్టు 25 (రిపబ్లిక్ న్యూస్)** గౌరవ జాతీయ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ బి. లీలా వెంకట శేషాద్రి సోమవారం నాడు పెంచికలపాడు నందుగల విశ్వభారతి జనరల్ ఆసుపత్రిలోని మానసిక వికలాంగుల విభాగాన్ని తనిఖీ చేయడం జరిగింది. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలతో మానసిక వికలాంగుల సంక్షేమం కొరకు, వారికి న్యాయ సహాయం అందించడం కోసం ఎల్ సమ్? కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. అనంతరం వార్డు నందు గల మానసిక వికలాంగులను కలిసి వారితో మాట్లాడారు న్యాయపరమైన హక్కుల గురించి వారికి తెలియజేశారు. అనంతరం లీగల్ సర్వీసెస్ యూనిట్ ఫర్ మనోన్యాయ్ సభ్యులు మరియు వారి యొక్క సంబంధిత ఫోన్ నంబర్లు గల బోర్డు ను ఆవిష్కరించారు. మానసిక వికలాంగుల కు ఎవరికైనా న్యాయ సహాయం కావాలంటే బోర్డు నందు గల మెంబెర్స్ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేస్తే వారికి కావలసిన న్యాయ సహాయం అందిస్తారని తెలిపారు. వికలాంగుల ఆరోగ్య మరియు సంరక్షణ గురించి అలాగే వారికి అందుతున్న ఆహార, వైద్య సదుపాయాల గురించి అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వ భారతి హాస్పిటల్ డాక్టర్ మహేంద్ర కుమార్, డాక్టర్ శివ శంకర్ రెడ్డి సైక్రియాటిస్ట్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# యూరియా అక్రమ నిల్వలపై, అధిక ధరలపై చర్యలు తీసుకొని రైతులకు పుష్కలంగా ప్రభుత్వ ధరలలో యూరియా అందించాలి

## కోరుతూ తహసిల్దార్- జి.సుభద్రమ్మకు వినతిపత్రం సమర్పించిన రైతులు

**పాములపాడు ఆగస్టు 25 రిపబ్లిక్ న్యూస్:-**
పాములపాడు మండలంలో యూరియా ఎరువుల కొరత నేపథ్యంలో కొంతమంది వ్యాపారులు అక్రమంగా నిల్వలు చేసి, అధిక ధరలకు విక్రయిస్తున్నారని రైతులు కురువ.ఎల్లయ్య, వీరారెడ్డి, కె.బాలస్వామి, భూషణం,జబులయ్య, రామకృష్ణ రెడ్డి, ఆవులయ్య, తదితర రైతులు గ్రీవెన్స్ లో తహసిల్దార్- జి.సుభద్రమ్మ, ఎంపీడీవో- ఎన్.చంద్రశేఖర్ లకు వినతి పత్రం సమర్పించడం జరిగింది. అనంతరం ఏర్పాటుచేసిన పత్రికా విలేకరుల సమావేశంలో రైతులు కురువ. ఎల్లయ్య, వీరారెడ్డి, కె.బాలస్వామి, భూషణం, జంబులయ్య, రామకృష్ణారెడ్డి, ఆవులయ్య, తదితరులు మాట్లాడుతూ ఎరువుల దుకాణాలకు యూరియా సరిపడా వస్తున్న రైతు భరోసా కేంద్రాలకు ఎందుకు రావడం లేదని అన్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారము 50 కేజీల



యూరియా బస్తా-270/- రూపాయలు అమ్మాలి, కానీ 650/- రూపాయల ప్రకారము మందుల దుకాణాలలో విక్రయిస్తున్న మండల వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకపోవడం గమనార్హమని అన్నారు. ఈ విషయము రైతులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన బిల్లులు వేయించుకునే రావాలని సలహాలు ఇస్తున్నారని అన్నారు. రైతులకు సరిపడా యూరియా అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ పరిస్థితిని వెంటనే అరికట్టాలని, అక్రమ నిల్వలు చేస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అధిక ధరలకు అమ్మకాలు జరిగితే పేద రైతులు నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే మార్కెట్లలో తనిఖీలు చేసి, అక్రమ నిల్వ చేసిన వారిపై చర్యలు తీసుకొని, యూరియా సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ రైతులు పాములపాడు తహసిల్దార్- జి.సుభద్రమ్మ, ఎంపీడీవో- ఎన్.చంద్రశేఖర్ లకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో రైతులు నాగేష్, ఎస్.శేఖర్, ఎస్ఎండి.హనీఫ్, కే.నాగస్వామి, పి.వెంకటేశ్వర్లు, ఈశ్వరయ్య, టి.నారాయణ, ఎం. సి.సుబ్బారెడ్డి, వి.అంజి, జి.చంద్రయ్య, సాలె.కృష్ణుడు, పి.వెంకటేశ్వర్లు, జి.గోపాల్, పాల్గొన్నారు

# నారాయణఖేడ్ కీర్తిశేషులు మాజీ పీపీసీ చైర్మన్ శాసనసభ్యులు పట్లోళ్ల కిష్టారెడ్డి గారి 10 వ వర్ధంతి

## మా ఫంక్షన్ హల్ కార్యక్రమంలో పాల్గొన్న జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కార్. శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి. తోట లక్ష్మీ కాంతారావు. రాష్ట్ర నాయకులు పట్లోల చంద్రశేఖర్ రెడ్డి.




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 26రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం భీష్మ పితామహుడు కీర్తిశేషులు పట్లోళ్ల కిష్టారెడ్డి పదవ వర్ధంతి కార్యక్రమం పీకే ఆర్ ఘాట్ వద్ద పుణ్యతిథి కార్యక్రమం నిర్వహించి. ఈ తక్షశిలా స్కూల్లో నూతన మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల కిష్టారెడ్డి విగ్రహం ఆవిష్కరించి పూలమాల వేసి నివాళులు అర్పించిన కుటుంబ సభ్యులు కార్యకర్తలు నాయకులు. మరియు మా ఫంక్షన్ హాల్లో సంస్మరణ సభ కార్యక్రమం నిర్వహించారు. సంస్మరణ సభలో ముఖ్య అతిథులు ప్రసంగించి బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి తోడ్పడి నియోజవర్గ అభివృద్ధికి బాటలు వేసిన సారధిగా కొనియాడారు. వక్తులు ప్రసంగిస్తూ తండ్రి చూపిన బాటలోనే నడుస్తున్న కుమారులు శాసనసభ్యులు డాక్టర్ పట్లోల సంజీవరెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రశంసించారు. ప్రజలకు అందుబాటులో కిష్టారెడ్డి కుటుంబం ముందు వరుసలో ఉందని తెలిపారు. పది సంవత్సరాలు గడిచినా కూడా అభిమానం తగ్గని నేతగా కీర్తిశేషులు మాజీ ఎమ్మెల్యే కిష్టారెడ్డి ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచి ఉంటాడని తెలియజేశారు. ప్రజలకు నిరంతరం కష్టసుఖాలలో అందుబాటులో ఉండి వారు సూచించిన బాటలోనే నడుస్తున్న వారి కుమారులకు కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా తోడ్పాటు అందిస్తామని నేతలు సూచించినారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న డిసిసి అధ్యక్షులు నిర్మల జగ్గారెడ్డి గారు.జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంజయ్య. నగేష్ కుమార్ షెట్కర్ జిల్లా ప్రణాళిక మాజీ సభ్యులు . గిరిధర్ రెడ్డి టీజీఐసీ చైర్మన్ . ఉజ్వల్ రెడ్డి.చెరుకు శ్రీనివాస్ రెడ్డి. సుప్రభాత రావ్ . ఆవుల రాజిరెడ్డి. రాష్ట్ర నాయకులు పట్లోల చంద్రశేఖర్ రెడ్డి.పట్లోల సుధాకర్ రెడ్డి జిల్లా నాయకులు.డీసీఎంఎస్ మాజీ చైర్మన్ సిద్ధన్న పాటిల్ నియోజకవర్గ గ్రామాల నుండి తండోపతండాలుగా వచ్చిన నాయకులు కార్యకర్తలు ప్రజలు అభిమానులు పంచగామ గ్రామంలో పీకేఆర్ ఘాట్ వద్ద పూలమాలలు వేసి నివాళులు తెలిపి మా ఫంక్షన్ హాల్ లో సంస్మరణ సభలో పాల్గొని విజయవంతం చేశారు .ఈ కార్యక్రమంలో తాలూకా మాజీ జెడ్పిటిసిలు మాజీ ఎంపీపీలు. మాజీ సర్పంచులు. మాజీ ఎంపిటిసిలు. మాజీ వార్డు సభ్యులు. జిల్లా నాయకులు నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం రజకులకు ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

## -సి.గురుశేఖర్,రాష్ట్ర అధ్యక్షులు,ఏపీ రజక వృత్తిదారుల సంఘం







**కర్నూలు కలెక్టరేట్ :ఆగస్టు 25 రిపబ్లిక్ న్యూస్:-**
ఏపీ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు చాకిరేవు ధర్నా కార్యక్రమానికి జిల్లా ట్రెజరర్ సిహెచ్ శ్రీనివాసులు ఓల్డ్ సిటీ కార్యదర్శి సి జయమ్మ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సి. గురుశేఖర్,కర్నూల్ సిటీ కార్యదర్శి సి. శేషాద్రి,మహిళా నాయకురాలు ఈ ఎల్ ఎస్ రత్తమ్మ మాట్లాడుతూ భారతదేశా నికి స్వాతంత్రం వచ్చి 79సంవత్సరాలు పూర్తయినప్పటికీ సామాజిక సేవ వృత్తిలో ఉన్న రజకులపై నేటికీ దాడులు. దౌర్జన్యాలు. అక్రమ కేసులు,మహిళలపై అత్యాచారాలు,హత్యలు కొనసాగడం దురదృష్టకరం అన్నారు.సమాజంలో అగ్రవర్ణాలకు చెందిన వారి నుండి రజకులు అంటరానితనం కులవ్యక్షతకు గురవుతూనే ఉన్నారు.శ్రమకు తగిన వేతనం అడగడం కూడా నేరంగా భావిస్తున్నారని అన్నారు.అగ్రవర్ణాల వారు పెత్తందారి చర్యలకు పాలు పడుతూ రజకులను శ్రమ దోపిడీ చేస్తున్నారు.2024 సాధరన ఎన్నికల సందర్భంగా తెలుగుదేశం,జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం తమ ఎన్నికల ప్రణాళికలో రజకులకు ఇచ్చిన హామీలను అమలుపరచాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయల ముందు ధర్నా కార్యక్రమానికి సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు ఇవ్వడం జరిగింది.అందులో భాగంగానే కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు చాకిరేవు కార్యక్రమం గాడిదలతో ధర్నాను నిర్వహించిన్నట్లు చెప్పారు.రజక కార్పొరేషన్ కు రూ.1000కోట్ల నిధులను కేటాయించాలి,50సంవత్సరాలు నిండిన ప్రతి రజకునికి ఐదువేల పెన్షన్ మంజూరు చేయాలి.రజకులకు ఎస్సీ, ఎస్టీ తరహాలో సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి,జీఓ నెంబర్ 27 ప్రకారం ప్రభుత్వ శాఖల్లో ధోబి పోస్టులను రజక వృత్తిదారులచే భర్తీ చేయాలి, కాంట్రాక్టర్ పద్ధతిని రద్దు చేయాలన్నారు.
విశ్వకర్మ కౌశల్య యోజన పథకం పొందిన లబ్ధిదారులకు తక్షణమే పనిముట్లను పంపిణీ చేయాలి.వడ్డీ లేని రుణం ఇవ్వాలి,అపార్ట్మెంట్ వాచ్మెన్ కం ఇస్త్రీదారులకు లేబర్ డిపార్ట్మెంట్ ద్వారా గుర్తింపు కార్డులు ఇచ్చి కనీస వేతనం రూ.12000 రూపాయలుగా నిర్ణయించాలి.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాదిరిగా ఇంటి దగ్గరే ఇస్త్రీ చేసే వారందరికీ కేటగిరి వన్ కింద మీటర్లు అమర్చి 250యూనిట్ల ఉచిత విద్యుత్తునివ్వాలి,జీఓ నెంబర్ 6 ప్రకారం జిల్లా రజక వెల్ఫర్ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన మూడు నెలలకు ఒకసారి జరిపి రజక వృత్తిదారుల సమస్యలను చర్చించి పరిష్కరించాలి. 2019 సంవత్సరంలో ఇచ్చిన జీవో నెంబర్ 111ప్రకారం అవసరమున్న ప్రాంతాలలో నూతన ధోబి గాట్లు పదిలక్షలతో నిర్మించాలి.జీవో నెంబర్ 343 ప్రకారం చెరువులు,కుంటలు,దోబీ ఘాట్,స్థలాలు రజకులకే పూర్తి హక్కు కల్పించాలన్నారు.గతంలో ఉన్న సొసైటీలను పునరుద్ధరించి బ్యాంకులతో నిమిత్తం లేకుండా ప్రతి సొసైటీకి రూ.10 లక్షలు రుణాన్ని ఇవ్వాలి.కర్నూలు నగరంలో గాడిదలను సంరక్షణ కొరకు నిలుపుదల కొరకు జమ్మి చెట్టు దగ్గర హంద్రీలో స్థలాన్ని కేటాయించాలి. ఎన్నికల ప్రణాళికలో కూటమి ప్రభుత్వం రజకులకు



ఇచ్చిన హామీలను అమలు చేయాలి.ఇల్లు లేని రజక వృత్తిదారులకు రెండు సెంట్లు స్థలము ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలి.రజక వృత్తిదారులకు హాని కలిగించే స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తున్నామన్నారు.ఎన్నికల హామీలను అమలు చేయకుంటే భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా రజక వృత్తిదారులను సమీకరించి అసెంబ్లీ ముట్టడికి సిద్ధమవుతావని వారు హెచ్చరించారు.ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ మీ సమస్యలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.ఈ ధర్నా కార్యక్రమంలో కర్నూలు న్యూ సిటీ అధ్యక్షుడు సి.రాముడు,జిల్లా ఉపాధ్యక్షులు పర్ల సుంకన్న,డాక్టర్ శేఖర్ బాబు,సహకార దర్శులు బెలగల్ బాలు, జిల్లా కమిటీ సభ్యులు సి.ఎల్లయ్య రమణ,రేణుక, పుష్ప,రేమట అంజి,పర్ల నాగేంద్ర,బస్తిపాడు చంద్రన్న,బజారి రంగస్వామి,ఈరన్న,నగర నాయకులు మద్దిలేటి,కర్రన్న,చందు,వీరేష్ శ్రీనివాసులు,అపార్ట్మెంట్ వాచ్మెన్ లు రజక వృత్తిదారులు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా పార్టీ అధ్యక్షులు మరియు ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యే



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 26రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండల కేంద్రంలో నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా పార్టీ అధ్యక్షులు సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్, జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుండి రైతులను నిండా ముంచింది అని అమలు కానీ ఆరు గ్యారెంటీలను ఇచ్చి అధికారంలోకి వచ్చింది అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ....ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఎమ్మెల్యే సంజీవరెడ్డి,నారాయణఖేడ్ నియోజకవర్గానికి మరియు సిర్గాపూర్ మండలానికి చేసింది ఏం లేదని తెలిపారు. ఈరోజు మేము ఇక్కడ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిసి హుటాహుటిన ఉదయాన్నే వచ్చి నల్లవాగు గేట్లు ఓపెన్ చేశారని ప్రాజెక్టు అలుగు వెళ్లి వారం రోజులు కావస్తున్న ఇప్పటివరకు గేట్లు విప్పలేదని ఈరోజు ఈ సమావేశం కారణంగా గేట్లు విప్పారని తెలిపారు. నల్లవాగు ప్రాజెక్టు కింద రైతులు పంటలు ఎండిపోతున్న చూస్తూ ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు మహిపాల్ రెడ్డి, జంగం శ్రీనివాస్, వైస్ ఎంపీపీ మాధవరావు పటేల్,మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రావు పాటిల్, పరమేష్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ్ బుజ్జి,ఖేడ్ మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్ పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ ఎంపీటీసీలు ముజామిల్, శాంతాబాయి,మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు బషీర్,మాజీ కౌన్సిలర్ విట్టల్ మాజీ సర్పంచులు సాయగౌడ్,రవీందర్,సంగప్ప,విజయ్, భారతి, పరమేష్,గ్రామ పార్టీ అధ్యక్షులు యాదవరావు పాటిల్,నాయకులు మాల్గొండ,కిరణ్ రావు పాటిల్, నర్సాగౌడ్, రమేష్ రాజా గౌడ్, ప్రశాంత్ సాగర్,చింటూ నరేష్, మహేందర్ గౌడ్, ప్రసాద్ గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు ఉన్నారు.

# నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేద్దాం

## నగరపాలక సర్వసభ్య సమావేశంలో మేయర్ బి.వై. రామయ్య - రూ.4.06 కోట్లు విలువైన అభివృద్ధి పనులకు ఆమోదం








**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 25(రిపబ్లిక్ న్యూస్)**
నగర ప్రజల భాగస్వామ్యంతో కర్నూలును అన్ని విధాలా అభివృద్ధి చేద్దామని నగర మేయర్ బి.వై. రామయ్య అన్నారు. ఈ నెల 2న అనివార్య కారణాల వల్ల వాయిదా పడ్డ సర్వసభ్య సమావేశాన్ని తిరిగి సోమవారం నిర్వహించారు. స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో మేయర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, కమిషనర్ పి.విశ్వనాథ్, స్టాండింగ్ కమిటీ సభ్యులు, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు హాజరయ్యారు.
మొత్తం 15 తీర్మానాలను ఆమోదించారు. రూ.4.06 కోట్ల విలువ గల అభివృద్ధి పనులకు నిధులు కేటాయించారు. అదేవిధంగా నగరంలో రహదారులు, డ్రైనేజీ, పార్కులు, పైప్‌లైన్లు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి పలు తీర్మానాలను ఆమోదించారు. అనంతరం జోన్ల ఏర్పాటు, వీధి దీపాల ఏర్పాటు, వీధి శునకాల బెడద నివారణ, శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయడం, పారిశుధ్యం, మున్సిపల్ పార్కింగ్ ప్రదేశాల్లో వ్యాపారాల నిషేధం, వినాయకచవితి సందర్భంగా అన్నదాన కార్యక్రమాల వద్ద స్వచ్ఛత పనుల కోసం యాక్షన్ ప్లాన్ వంటి అంశాలపై చర్చించారు. వార్డుల్లో కార్పొరేటర్లు లేవనెత్తిన సమస్యలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు.
ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి మాట్లాడుతూ.. ఎన్‌హెచ్-340సి రహదారి విస్తరణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. వెంచర్లలో మౌలిక వసతులు కల్పించని రియల్టర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కల్లూరు పరిధిలో నుంచే ఆదాయం ఎక్కువగా వస్తున్నప్పటికీ సమస్యల పరిష్కారంలో జాప్యం జరుగుతోందని ఆయన తెలిపారు. వచ్చే వేసవిలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా ఇప్పటి నుంచే చర్యలు తీసుకోవాలని సూచించారు.కమిషనర్ మాట్లాడుతూ ఘన వ్యర్థాల నిర్వహణ కోసం ప్రత్యేక చైతన్య కార్యక్రమాలు చేపట్టబోతున్నామని, వినాయకచవితి సందర్భంగా అన్నదాన కార్యక్రమాల వద్ద స్వచ్ఛత కోసం ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తామని తెలిపారు. కార్పొరేటర్లు లేవనెత్తిన అంశాలను పరిష్కరిస్తామని, నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు ప్రజాప్రతినిధులు, ప్రజల సహకారం తీసుకుంటామని కమిషనర్ స్పష్టం చేశారు.
సమావేశంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, ఆర్ఓలు జునైద్, ఇశ్రాయేల్, వాజిద్, టీపీఆర్ఓ శ్రీనివాసులు, అకౌంట్స్ ఆఫీసర్ చుండి ప్రసాద్, ఎగ్జామినర్ సుబ్రహ్మణ్యం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### ఆమోదించిన తీర్మానాలు

%1. 25వ వార్డు హౌసింగ్ బోర్డు కాలనీలో రూ.45 లక్షలతో పైప్‌లైన్ నిర్మాణానికి పచ్చజెండా ఊపారు.
2. 43వ వార్డు సీసీ డ్రైన్, సీసీ రహదారి నిర్మాణానికి రూ.27 లక్షలు కేటాయించారు.
3. 44వ వార్డు వీనస్ కాలనీ పార్క్ అభివృద్ధికి రూ.44 లక్షలు మంజూరు చేశారు.
4. 45వ వార్డు వెంకటరమణ కాలనీ, ప్రేమ్‌నగర్ ప్రాంతాల్లో రూ.49 లక్షలతో సీసీ రహదారి, సీసీ డ్రైన్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.
5. జోహరపురం డంప్‌యార్డు నుండి ఇందిరమ్మ కాలనీ వరకు బీటీ రోడ్ మరమ్మత్తులు చేపట్టేందుకు రూ.26 లక్షలు కేటాయించారు.
6. 26వ వార్డు దేవనగర్‌లో సీసీ డ్రైన్ నిర్మాణానికి రూ.15 లక్షలు కేటాయించారు.
7. 38వ వార్డు ఎల్.పేట, మునగాలపాడు ప్రాంతాల్లో సీసీ రహదారి, సీసీ డ్రైన్ నిర్మాణానికి రూ.56 లక్షలు కేటాయించారు.
8. 38వ వార్డు సమతానగర్, సాయినగర్ ప్రాంతాల్లో సీసీ డ్రైన్ నిర్మాణానికి రూ.54.50 లక్షలు కేటాయించారు.
9. 39వ వార్డు అంబేద్కర్ నగరంలో రూ.42 లక్షలతో సీసీ డ్రైన్, సీసీ రహదారి నిర్మాణానికి పచ్చజెండా ఊపారు.
10. 40వ వార్డు లక్ష్మణ్‌సింగ్ కాలనీ, మమతానగర్ ప్రాంతాల్లో డ్రైనేజీ కాలువలు, రహదారుల నిర్మాణానికి రూ.47.50 లక్షలు కేటాయించారు.
11. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా వీధి వ్యాపారుల కోసం వివిధ ప్రాంతాలను గ్రీన్ జోన్%-%46, రెడ్ జోన్%-%51, అంబర్ జోన్%-%31గా విభజించి, అందులో ఏర్పాటు చేయాల్సిన షాపుల సంఖ్యలను ఆమోదించారు.
12. లక్ష్మీపురం గ్రామ సర్వే నెం.793 పార్ట్‌లో 6 ఎకరాల విస్తీర్ణంలో గ్రీన్‌కో సంస్థ సి.ఎస్.ఆర్. నిధులతో క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు నిరభ్యంతర ధృవీకరణ పత్రం ఇచ్చేందుకు ఆమోదం తెలిపారు.
13. కల్లూరు గ్రామ సర్వే నెం.585లో 15 సెంట్ల స్థలంలో శాంతి మనల మహిళా సమైఖ్య వారు స్త్రీ శక్తి భవనం/కార్యాలయం నిర్మించేందుకు నిరభ్యంతర ధృవీకరణ పత్రం ఇచ్చేందుకు ఆమోదం తెలిపారు.
14. ప్రజారోగ్య విభాగం ఆప్కాస్ కింద పనిచేస్తూ మరణించిన జె.రాముడు స్థానంలో ఆయన కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశం ఇవ్వడానికి ఆమోదం తెలిపారు.
15. గార్గేపురం డంప్‌యార్డు వద్ద ఆంటోనీ లారా ఎన్విరో సొల్యూషన్స్ లిమిటెడ్ సంస్థ ప్లాంట్ ద్వారా చెత్త నుండి విద్యుత్ ఉత్పత్తి కోసం 15 ఎకరాల భూమిని కేటాయించేందుకు ఆమోదం తెలిపారు.

# మార్కెట్ యార్డు చైర్మన్ నామినేటెడ్ పదవి పై స్పష్టత ఇవ్వాలి - సిపిఐ

**చైర్మన్ నామినేటెడ్ పదవి పై దోబూచులాట వీడాలి - జూనెబోయిన ఆర్.ఆర్.జె ల తీరు ఎటువైపు - అంబోజి**

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, ఆగస్టు25 (రిపబ్లిక్ న్యూస్)** జగ్గయ్యపేట మార్కెట్ యార్డు చైర్మన్ పదవి విషయంలో అధికార తెలుగుదేశం పార్టీ ప్రజాప్రతినిధులు స్పష్టత నివ్వాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు, అంబోజి శివాజీ ఒక్క ప్రకటనలో పేరుకొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగ్గయ్యపేట మార్కెట్ యార్డు చైర్మన్ నామినేటెడ్ పదవిని రాష్ట్ర ప్రభుత్వం యస్.సి దళిత మహిళకు అవకాశం కల్పించిన విషయం అందరికి తెలిసినదే నని వారు అన్నారు. అధికారం లో ఉన్న జగ్గయ్యపేట స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకుల మధ్య అంతర్గత కుమ్ములాటలు ఏమిటో దళితులకు అర్థంకాక తర్జనభర్జనలు పడుతున్నారని, దళితులు ఓట్ల కోసమే కాని వారికి కేటాయించిన సీట్ల కోసం అర్హులంకాదా అని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రోస్టర్ పద్దతిలో కేటాయించిన యస్.సి దళిత మహిళ రిజర్వేషన్ సైతం పక్కదారి పట్టించే విధంగా కొంత మంది



వ్యక్తుల స్వలాభం కోసం ఓసి గా కేటాయించినట్లు ప్రచారం తారాస్థాయికి చేరిందని వారున్నారు. దళితులు స్థానిక అగ్ర నాయకత్వానికి మొర పెట్టుకున్నా, పట్టించుకోవడం లేదనే ఆందోళనతో దళితులు రిజర్వేషన్ ని కాపాడుకోవడం కోసం కొందరు అత్యున్నత న్యాయస్థానం సైతం ఆశ్రయించ డంతో ప్రభుత్వానికి చివాట్లు పెట్టిని విషయం విధితమే. అయినప్పటికి స్థానిక అధికార తెదేపా ఆర్.ఆర్.జె ల మధ్య జరుగుతున్న కోల్డ్ వార్ వల్ల దళితులకు అన్యాయం చేయాలనే నాయకులు ఆలోచనల తీరుందని వారు విమర్శించారు. ఇప్పటికి ఆర్.ఆర్.జె ల నోరు మెదపక పోవడం చాలా భాదకరమని వారు అన్నారు. ఇప్పటికైన జగ్గయ్యపేట అధికార తెదేపా ఆర్.ఆర్.జె లు నోరు విప్పి జగ్గయ్యపేట మార్కెట్ యార్డు చైర్మన్ నామినేటెడ్ పదవి సందిగ్ధత పై పెదవి విప్పాలని వారు అన్నారు. ఈ విషయంలో త్వరగా తేల్చకపోతేజగ్గయ్యపేట చరిత్ర లో తెదేపా అగ్ర నాయకులైన ఆర్.ఆర్.జె లు అన్యాయం చేసిన వారిగా దళితుల హృదయాలలో మిగిలి పోతా రని వారు తెలియజేశారు. ఇప్పటికైన దోబూచులాట మానుకోవాలని, నియోజకవర్గం లో బిసి, యస్.సి, యస్.టి, మైనారిటీ వర్గాల నామినేటెడ్ పదవుల పై వారి మధ్య వైషమ్యాలు సృష్టించ వద్దని, ఒకే వేదిక పై ఆర్.ఆర్.జె లు స్పష్టత ఇవ్వాలని పదవులు ఇచ్చే ముందే అన్నీ జాగ్రత్తగా చూసుకోవాలి అని ఇలా విడుదలైన తరువాత ఇబ్బందులు పడకూడదు అని వారు డిమాండ్ చేశారు.

# ఒక్క క్లిక్ వేయి భావాల లాజిక్

**- ఛాయాచిత్రం మధురానుభూతులకు సజీవ సాక్ష్యం - పాత్రికేయరంగంలో ఫోటో జర్నలిస్టుల పాత్ర కీలకం**

**- ఫోటోలు లేని వార్తా పత్రిక వెలుగు లేని దివిటీ వంటిది - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, విశ్రాంత ఐఏఎస్ అధికారి డి. చక్రపాణి**







**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, ఆగస్టు25 (రిపబ్లిక్ న్యూస్)** ఫోటోగ్రాఫర్ ఒక్క క్లిక్‌తో కెమెరా లో బంధించే ఛాయాచిత్రం వేయి భావాల లాజిక్ అని ఫోటో లు ఎన్నో మధురానుభూతుల కు సజీవ సాక్ష్యాలుగా నిలుస్తాయని, ఫోటో లేని వార్తా పత్రిక వెలుగు లేని దివిటీ లాంటి దని, ఛాయాచిత్రం చూడటంతో నే సగం వార్తా సారాంశం పాఠకులకు అర్థమయిపోతుం దని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ, విశ్రాంత ఐఏఎస్ అధికారి డి. చక్రపాణి అన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోటోగ్రఫీ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రదానోత్సవాన్ని సోమవారం కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, విశ్రాంత ఐఏఎస్ అధికారి డి.చక్రపాణి. డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహంతో కలిసి తొలుత కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం ఔత్సాహిక ఫోటోగ్రాఫర్ పి.ప్రసాద్ సేకరించిన పురాతన అరుదైన కెమెరాలను ఆసక్తిగా తిలకించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో కలెక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ మధురానుభూతులను ఫోటోల రూపంలో భావితరాలకు అందించేందుకు వీలుంటుందని. ఫోటోలు అనేవి తరతరాలకు విజ్ఞాన వారధులని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఏది చేసినా వినూత్నంగా చేయాలని ప్రోత్సహిస్తుంటారని, విలువైన వనరుల సృష్టి జరగాలని ఆకాంక్షిస్తారని. ఫోటోగ్రఫీ పోటీల నిర్వహణ ద్వారా ఫోటోగ్రాఫర్ల ను ప్రోత్సహించి. కొత్త ఉత్తేజం తో వారు ముందడుగు వేసేలా దోహదపడతాయన్నారు. ఎన్‌టీఆర్ జిల్లా ఆర్థిక రంగానికి దాదాపు 67 శాతం సేవా రంగం ద్వారా లభిస్తోందని. పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడం ద్వారా సేవా రంగం మరింత పురోగతి సాధించేందుకు వీలుంటుంద న్నారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాకారానికి సమష్టి కృషి అవసరమని. ఛాయా చిత్రాల విజ్ఞాన సారథులు అయిన ఫోటోగ్రాఫర్లు కూడా ఇందులో భాగస్వాములు కావాలన్నారు. ఈ పోటీలు ఆరంభం మాత్రమేనని. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించను న్నట్లు కలెక్టర్ డా.జి.లక్ష్మీశ పేర్కొన్నారు.

విశ్రాంత ఐఏఎస్ అధికారి డి.చక్రపాణి మాట్లాడుతూ. ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు, ఫోటోగ్రాఫర్లను ప్రోత్సహించేందుకు వివిధ రకాల ఇతివృత్తాలతో ఫోటోగ్రఫీ పోటీలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని. విజేతలకు హృదయపూర్వకఅభినందనలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నో సవాళ్లు ఉన్నా వాటిని ఎదుర్కొంటూ ఫోటోగ్రాఫర్లు విజయవంతంగా ముందుకెళ్తు న్నారని. వృత్తి జీవితానికి వన్నె తెస్తూ ఆదర్శంగా నిలుస్తున్నా రని పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ డా.జి.లక్ష్మీశ, విశ్రాంత ఐఏఎస్ అధికారి చక్రపాణిలు ఫోటోగ్రఫీ పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేసి సత్కరించారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాలు, స్వచ్ఛాంధ్ర /స్వచ్ఛ ఎన్‌టీఆర్, యోగాంధ్ర, తల్లికి వందనం/విద్య, ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్లు, దీపం- 2, న్యూస్ ఫోటోలకు సంబంధించి మూడు విభాగాల్లో ఫోటోగ్రఫీ పోటీలు నిర్వహించగా విజేతలకు ప్రతి విభాగంలో ప్రథమ (రూ.10 వేలు), ద్వితీయ (రూ.7,000), తృతీయ (రూ.4 వేలు) బహు మతులతో పాటు రూ.2 వేలు చొప్పున ఆరుగురికి ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. మెమెంటోలు, శాలువాలతో సత్కరించారు.

### విజేతలు వీరే..:

- మొదటి విభాగమైన పర్యాటక ప్రాంతాలు, స్వచ్ఛాంధ్ర, యోగాంధ్ర అంశంలో జీఎన్ రావు (ది హిందూ), సీహెచ్‌వీ మస్తాన్ (ది హాన్స్ ఇండియా), కేవీఎస్ గిరి (ది హిందూ) ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందుకున్నారు. సి.మల్లికార్జున్ (ఈనాడు), పి.రాజేష్ (ఆంధ్రజ్యోతి), ఎం.ప్రశాంత్ (ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్), సీహెచ్ నారాయణరావు (దక్కన్ క్రానికల్), పి.ప్రసాద్ (ఎస్‌డీఎంఎస్‌డీ), ఎస్ఎస్ విజయబాబు (టైమ్స్ ఆఫ్ ఇండియా) ప్రోత్సాహక బహుమతులు అందుకున్నారు.
- రెండో విభాగంలో తల్లికి వందనం/విద్య, ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్లకు చెందిన ఫోటోల్లో ఎ.రాజేంద్రప్రసాద్ (ఐ అండ్ పీఆర్), జీఎన్ రావు (ది హిందూ), ఆర్‌వీ అప్పారావు (ఫ్రీలాన్సర్)లు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందుకున్నారు. కేవీఎస్ గిరి (ది హిందూ), ఎ.రామచంద్రరావు (ప్రజాశక్తి), బి.మరిదయ్య (ఈనాడు), వైవీవీ సత్యనారాయణ (ఈనాడు), సంపత్ కుమార్ (ఈనాడు), ఎంపీఎస్‌కే దుర్గాప్రసాద్ (ఈనాడు)లు ప్రోత్సాహక బహుమతులు అందుకున్నారు.
- మూడో విభాగంలో బెస్ట్ న్యూస్ పిక్చర్‌లో సీహెచ్ నారాయణరావు (దక్కన్ క్రానికల్), జి.మహేశ్ (టైమ్స్ ఆఫ్ ఇండియా), ఎం.ప్రశాంత్ (ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్)లు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు జీవీ నారాయణ (ఆంధ్రజ్యోతి), ఎన్.కిశోర్ (సాక్షి), బి.మరిదయ్య (ఈనాడు), కె.చక్రపాణి (సాక్షి), డి.లక్ష్మణ్ (ఆంధ్రజ్యోతి), బి.సతీష్‌కుమార్ (ఆంధ్రజ్యోతి)లు ప్రోత్సాహక బహుమతులు అందుకున్నారు.



ఆచార్య నాగార్జున విశ్వవిద్యా లయం జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ అసోసియేటెడ్ ప్రొఫెసర్ జి.అనిత,ఎఫ్ఆర్‌పీఎస్ అవార్డు గ్రహీత, సీనియర్ ఫోటో జర్నలిస్టు టి.శ్రీనివాసరెడ్డి, విజయవాడ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె.రవికుమార్, హిందూ రిటైర్డ్ ఫోటోగ్రాఫర్ సీహెచ్ విజయ భాస్కర్, ఆంధ్రజ్యోతి మాజీ సీనియర్ ఫోటో జర్నలిస్టు డి.సీతారాం, ఐ అండ్ పీఆర్ అధికారి కె.రవి పోటీలకు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో హిందూ రిటైర్డ్ ఫోటోగ్రాఫర్ సీహెచ్ విజయ భాస్కర్, ఎఫ్ఆర్‌పీఎస్ అవార్డు గ్రహీత, సీనియర్ ఫోటో జర్నలిస్టు టి.శ్రీనివాసరెడ్డి, విజయవాడ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె.రవికుమార్, సీనియర్ ఫోటోగ్రాఫర్లు రూబెన్ బెసాలియల్, వైడీ ఆనంద్, డీఐపీఆర్వో కేవీ రమణరావు, డీపీఆర్వో ఎస్‌వీ మోహనరావు, ఆడియో విజువల్ సూపర్‌వైజర్ వీవీ ప్రసాద్, వివిధ పత్రికలకు చెందిన ఫోటోజర్నలిస్టులు, ఏపీ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అనేక మసీదుల దర్గాల సమస్యలను మైనారిటీ వ్యవహారాల సలహాదారు షరీఫ్ భాయి ద్వారా సమస్యలు పరిష్కారించడం తో పాటు మైనారిటీ లకు అండగా నిలబడిన ప్రజా నాయకుడు ఎమ్మెల్యే బొండా ఉమ



**విజయవాడ ప్రతినిధి, ఆగస్టు25 (రిపబ్లిక్ న్యూస్)** అన్ని మతాల వారికి శ్మశాన వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తు వాంబే కాలనీ కబ్రస్థానాన్ని ?40 లక్షల రూపాయలతో ఆధునీకీకరించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం ఎమ్మెల్యే బొండా ఉమ హిందూ శ్మశానాలతో పాటు, ముస్లింల కబ్రస్థానాల అభివృద్ధికి కూడా ప్రత్యేక శ్రద్ధ చూపిస్తు కబ్రస్థానాల అభివృద్ధికి కృషి చేస్తాం. సోమవారం 9:30 “గం లకు” పైపుల రోడ్ నుండి వాంబేకాలని వేళ్ల దారిలో ఉన్నటువంటి జన్నతుల్ భాగ్ ఖబ్రస్తాన్ నందు నమాజ్ చదువుకునేందుకు షెడ్డు “గుసుల్ ఖానా వజు ఖానా” ఏర్పాటుకై శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని కొబ్బరికాయ కొట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వర రావు ముస్లిం మతపెద్దలతోకలిసి పాల్గొన్నారు

ఈ సందర్భంగా బొండా ఉమ మాట్లాడుతూ కబ్రస్థానం అనేది మనిషి జీవితంలో ఆఖరి గమ్యస్థానం, అక్కడ ప్రశాంత వాతావరణంలో పూర్వీకులకు పూజలు, నమాజులు చేసుకునేందుకు వీలుగా అన్ని వసతులు కల్పించాలనేది తెలుగుదేశం ప్రభుత్వ లక్ష్యం అని, గతంలో కబ్రస్థానాల్లో అంత్యక్రియలు నిర్వహించుకోవడానికి కనీస వసతులు కూడా లేక ప్రజలు ఇబ్బందులు పడ్డారు అని. అనేక మసీదుల దర్గాల సమస్యలలో మెరుగైన వసతులు కల్పించినప్పటికీ, అన్నిప్రాంతాలలో ఆధునికీకరణ చేపట్టాల్సిన అవసరం ఉంది అని, మైనారిటీలైన ముస్లింలకు అంత్యక్రియల తర్వాత వారి మతాచారాల ప్రకారం కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి, ప్రార్థనలు చేసుకోవడా నికి, టాయిలెట్స్ వంటి కనీస వసతులు కూడా లేని ఈ కబ్రస్థానంలో ఇప్పుడు అన్ని వసతులు కల్పించబడుతు న్నాయి అని ప్రస్తుత అవసరా లకు అనుగుణంగా ఇప్పటికే సెంట్రల్ నియోజకవర్గాన్ని తాను శాసనసభ్యులుగా ఎన్నికైన తర్వాత ?250కోట్ల రూపాయ లతో రోడ్లు, స్ట్రీట్ లైట్లు, పార్క్ లు, హెల్త్ కేర్ సెంటర్, స్కూల్ బిల్డింగ్స్ వంటి అన్ని రంగాల లోనూ అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుంది అని.

మైనారిటీలైన ముస్లింలకు అన్ని విధాలా అండగా



ఉంటామని ఇంకా ఏమైనా అదనపు వసతులు అవసరమైతే తన దృష్టికి తీసుకురావాలని, ప్రజల అవసరాలను తీర్చడమే తెలుగుదేశం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యంగా భావిస్తున్నాము అని, నియోజకవర్గంలో అన్ని రకాల అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయి, ప్రజలందరికీ మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం అని బొండా ఉమ తెలియజేసారు. ఈ కార్యక్రమం లో సెంట్రల్ నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు ఎస్ కె గౌస్ భాషా, ఎస్ కె రహీం, ఎస్ కె మేహెరుదిన్, కంచి ధనషేఖర్, షేక్ అన్వర్, బడేబాజీ, హానీఫ్, షేక్ జాని, మలేశ్వర రావు, కంచేటి నాగరాజు, కంచి ధనశేఖర్, ఆకుల సూరి, తదితరులు పాల్గొన్నారు.

# కోసూరి ప్రహ్లాద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సామినేని దంపతులు.





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, ఆగస్టు25 (రిపబ్లిక్ న్యూస్)** జగ్గయ్యపేట పట్టణంలోని సామినేని ఉదయభాను స్వగృహం నందు జనసేన నాయకులు, ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కోసూరి ప్రహ్లద్ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని కేక్ కటింగ్ చేయించి, వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను వారి సతీమణి సామినేని విమలభాను. భవిష్యత్ లో ఉన్నత పదవులు పొందాలని వారు ప్రహ్లద్ ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, రామచంద్రునిపేట సర్పంచ్ మద్దుల రామకృష్ణ, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా సంయుక్త కార్యదర్శి ఈమని కిషోర్ కుమార్, మైనారిటీ నాయకులు షేక్ సత్తార్, జనసేన నాయకులు ఆవాల భవానీ ప్రసాద్, పొలంపల్లి బాలకోటి, బండి నరేష్, గింజపల్లి మధు, షేక్ ఖదీర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు ప్రతినిధి, ఆగస్టు25 (రిపబ్లిక్ న్యూస్)**



పెనుగంచిప్రోలు మండలం %ఇ% గ్రామంలోని వ్యవసాయ సొసైటీ భవనం ఆవరణలో ఏర్పాటు చేసిన నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రజల సంక్షేమం కోసం ఎన్నో కొత్త పథకాలను తీసుకొచ్చి అమలు చేస్తున్నామని తెలిపారు. “దీపం” పథకం, “తల్లికి వందనం”, “స్త్రీ శక్తి”, “అన్నదాత సుఖీభవ” వంటి పథకాల ద్వారా మహిళలు, రైతులు, పేద కుటుంబాలందరికీ ప్రభుత్వం అండగా నిలుస్తోందని చెప్పారు. ఇప్పుడు అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులు ద్వారా మరింత పారదర్శకతతో, వేగవంతంగా సంక్షేమ పథకాల ప్రయోజనాలు లబ్ధిదారుల దాకా చేరుతాయని పేర్కొన్నారు. “ఆర్థికంగా ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ, అభివృద్ధి సంక్షేమమే మా ధ్యేయం. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తుంది” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, %ఊాజూ% చైర్మన్ కర్ల వెంకటనారాయణ, నీటి సంఘం అధ్యక్షులు కార్ల నాగేశ్వరరావు, యనమదల నరసింహారావు, సొసైటీ సభ్యులు కనపర్తి శ్రీనివాసరావు కూటమి నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొలగాని వెంకయ్య నివాళులర్పించి సామినేని ఉదయభాను





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, ఆగస్టు25 (రిపబ్లిక్ న్యూస్)** జగ్గయ్యపేట పట్టణం మాజీ కౌన్సిలర్ కొలగాని వెంకయ్య ఇటీవల మృతిచెందారు, ఈ రోజు జగ్గయ్యపేట మార్కెట్ యార్డు నందు వారి దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను.

# పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టిన ట్రాఫిక్ ఎస్ఐ నరేష్

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు25 (రిపబ్లిక్ న్యూస్)**



చందర్లపాడు బస్టాండ్ నుండి రథం సెంటర్ వరకు పండ్ల వ్యాపారులు రోడ్డుకు అడ్డంగా తోపుడు బండ్లు వ్యాపారాలు చేస్తుండటంతో ట్రాఫిక్ ఇబ్బంది గా మారింది రోడ్డుపైన తోపుడు బండ్లు పెట్టి వ్యాపారం నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన ఎస్సై నరేష్

ట్రాఫిక్ నియంత్రణ కోసం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన ఎస్ఐ నరేష్ పండ్ల వ్యాపారాలు వారికి కేటాయించిన స్థలంలోనే వ్యాపారాలు నిర్వహించాలి రోడ్డుపైకి వచ్చి వ్యాపారాలు నిర్వహిస్తే జరిమానాలు విధిస్తామని ఆయన తెలిపారు.

# నూతన వధూవరులకు ఆశీర్వదించిన శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

**ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు ప్రతినిధి, ఆగస్టు25 (రిపబ్లిక్ న్యూస్)**



పెనుగంచిప్రోలు మండలం, వెంగనాయకుని పాలెం గ్రామా నికి చెందిన దామల తిరుపతయ్య - సునీత దంపతుల కుమారుడు ఆంజనేయులు బిందుల వివాహ మహోత్సవ వేడుకలో పాల్గొని, నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించిన జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య.

# స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన మున్సిపల్ చైర్ పర్సన్

**నందిగామ ప్రతినిధి, ఆగస్టు25 (రిపబ్లిక్ న్యూస్)**



నందిగామ పట్టణం ప్రభుత్వ విప్, స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశాల మేరకు ఐదవ సచివాలయ పరిధిలో కూటమి నేతలతో కలిసి స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ విశ్వనాథపల్లి వాణి, అన్నం బుచ్చిబాబు, రాటకొండ రమణ, సచివాలయ సిబ్బంది, డీలర్లు పాల్గొన్నారు.

# యూరియా బస్తాల కోసం రోడ్డెక్కిన రైతన్న

- రైతు వ్యతిరేకి కాంగ్రెస్ ప్రభుత్వం
- రైతుల ధర్నాకు బిఆర్ఎస్ సంఘీభావం



**మల్లాపూర్, ఆగస్టు 25 ( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల కేంద్రంలో సోమవారం యూరియా కోసం రైతులు రోడ్డుపై బైఠాయించి దర్నా, రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా రైతు నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో యూరియా బస్తాలు దొరకక రైతులు పొలాలు విడిచిపెట్టి రోడ్ల వెంట తిరుగుతుంటే , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం రైతుల సమస్యలను గాలికొదిలేసి, తన పదవి కాపాడుకోడానికి డిల్లీ ప్రదక్షిణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి పరిపాలన చూస్తుంటే ' కాంగ్రెస్ అంటేనే పేదలకు కరువు" అనే నానుడి నిజమనిపిస్తుందని రైతులు ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే రైతులకు తగినంత యూరియా బస్తాలు అందుబాటులో ఉండేలా చూడాలని, లేని పక్షంలో రైతు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని రైతు నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ ధర్నా, రాస్తారోకో కార్యక్రమానికి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంఘీభావం తెలుపుతూ, మద్దతునిచ్చారు.

# జీవన్గి లో ముగిసిన శ్రావణ మాసం భజన

**ఎస్ సీ కమిటీ హాల్ లో శ్రావణ మాసం లో భక్తిశ్రద్ధలతో భజన**

**-శ్రీ లక్ష్మీనరసింహాస్వామి ప్రత్యేక పూజలు**

**-ఎస్ సీ కమ్యునిటీ హాల్ దగ్గర భక్తులకు అన్నదానం**





**బషీరాబాద్, ఆగష్టు 25 (రిపబ్లిక్ న్యూస్)**
శ్రావణమాసం సందర్భంగా నెల రోజులపాటు బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామంలోని ఎస్ సీ కమ్యునిటీ హాల్ భజన కొనసాగింది. ఏసీ కమిటీ హాల్ భవనంలో సోమవారం భజన సమాప్తి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి భక్తిశ్రద్ధలతో వెళ్లి స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు, భక్తులు మొక్కలు చెల్లించారు.భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో వై.అంజిలప్ప,ఆర్. అంజిలప్ప, వసంతప్ప, వీరప్ప, వై నర్సింలు, శాంతప్ప, టి. రాములు, దస్తప్ప,జట్టూర్ చంద్రప్ప, బసంతప్ప,మొగులప్ప, అనంతప్ప, జట్టూర్ రామ్, నిరంజన్, రమేష్, ఎస్సీ కాలనీ వాసులు , గ్రామ పెద్దలు,మహిళలు, యువకులు,తదితరులు పాల్గొన్నారు.



## సహకార పరపతి సంఘం పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు25 (రిపబ్లిక్ న్యూస్)** కోనాయపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం లో ఉమ్మడి కృష్ణాజిల్లా కేడీసీసీ బ్యాంక్ చైర్మన్, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం, మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్, జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ గద్దె అనురాధ కూటమి నేతలతో కలిసి పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య. ఈ మేరకు నూతనంగా ఎన్నికకాబడిన గ్రామ సొసైటీ ప్రెసిడెంట్ వానిరెడ్డి శివరామకృష్ణ ప్రసాద్ ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య. కార్యక్రమం లో గ్రామ సర్పంచ్, లాల్ బహదూర్ లిఫ్ట్ కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కోట వీరబాబు, పెద్ద ఎత్తున గ్రామస్తులు తెదేపా నేతలు కార్యకర్త లు తదితరులు పాల్గొన్నారు.



## వెదురు కలపతో తయారు చేసిన గణపతి

**రాయికల్ రురల్**

**ఆగస్టు 25 (రిపబ్లిక్ న్యూస్)**



రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామానికి చెందిన ఊరి సర్పయ్య తన కళా నైపుణ్యంతో, వినూతన ఆలోచనలతో అందరిని ఆకట్టుకుంటూనే ఉన్నారు. తాజాగా వెదురుతో 10 ఫీట్ల వినాయకుడిని చాలా సుందరంగా తయారు చేశారు. ఈ వినాయకుడిని మల్లాపూర్ మండలం వి. వి రావ్ పేట గ్రామ పంచాయితీ వారు 20,000/- రూపాయలతో తయారు చేయించుకున్నారు.

# నానో యూనియన్ వాడకంపై రైతులకు అవగాహన కార్యక్రమం



**రాయికల్ రురల్ ఆగస్టు 25(రిపబ్లిక్ న్యూస్)**
రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో రైతులకు వైఎస్ఆర్ శాఖ రాయికల్ మరియు కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారు సంయుక్తంగా గ్రామంలో రైతులకు అవగాహన కల్పించడం జరిగింది ముఖ్యంగా రైతులు పంట ఎదుగుదలకు యూరియాను అధిక మొత్తంలో చల్లడం జరుగుతుంది. వినువారు సామర్థ్యం 30% కన్నా మించి ఉండకపోవడం వలన రైతులు యూరియాను మోతాదు నుంచి వాడటం జరుగుతున్నది. దీని వలన ఆ పర్యావరణం కలుషితం కావడంతో పాటు నేలలు నిసారమవుతున్నాయి దీనికి ప్రత్యన్ మాయంగా వినిమయ సామర్థ్యం ఎక్కువగా ఉన్న నానో యూరియాను రైతులు తమ పంట పొలాలలో పంటదశ 20 25 రోజుల తర్వాత పిచికారి చేయాలని కోరడం జరిగింది. దీనివలన రైతులు ఎరువులకు అయ్యే ఖర్చు చాలా వరకు తగ్గించడంతోపాటు పంట తదితర ఎదుగుదలకు తోడ్పాటు చేస్తుందని తెలియజేశారు ఈ యొక్క అవగాహన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మాజీ ఎంపీటీసీ అది రెడ్డి సొసైటీ చైర్మన్ మైపతి రెడ్డి మాజీ సర్పంచ్ శ్యామల సామర్ల వేణు గారు రైతు నాయకులు రైతు సోదరులు తదితరులు పాల్గొన్నారు

# నందిగామలో ప్రతి బజారులో కుక్కల బెడద





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు25 (రిపబ్లిక్ న్యూస్):** పగలు బయటకు వెళ్లాం అంటే కుక్కల గుంపు రాత్రి ప్రశాంతంగా పడుకుందాం అంటే కుక్కల రోదన, స్థానిక చెరువు బజారు, అను అభి థియేటర్ చుట్టు ప్రక్కల స్కూళ్ళు ఉన్న వీధులలో, వీధి కుక్కలు హడహడి అంతా ఇంతా కాదు. ఉదయం పిల్లలు స్కూళ్లు వెళ్ళాలన్న తిరిగి ఇంటికి రావాలన్న పిల్లల ప్రక్కన వారి తల్లిదండ్రులు చేతిలో ఒక కర్ర పట్టుకొని తోడు ఉండాల్సిందే అలా లేకపోతే పిల్లల మీదకు దూకి ఎక్కడ కరుస్తాయో అని భయం. దాదాపుగా ఇక్కడ 13 నుండి 15 కుక్కలు ఉన్నవి. అవి గుంపులు గుంపులుగా వచ్చే పోయే వారి మీద పడుతాయి. కనీసం పెద్దవాళ్ళు బయటకు రావటానికి కూడా భయ పడి ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని, చేతిలో కర్ర పట్టుకుని బయటకు రావాల్సిన పరిస్థితి ఇక్కడ దాపురించింది.అయ్యా మున్సిపల్ అధికారులకు ఇక్కడ ప్రజలు విన్నవించి కొనునది ఏమనగా, అధికారులు తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని మనవి చేయునది ఏమనగా మమ్ముల్ని వీధి కుక్కలు బారిన పడకుండా అలాగే వాటి నుండి మాకు రక్షణ కలిగించ వలసినదిగా నగర ప్రజలు వేడుకుంటున్నారు.

# ఎంపీ అరవింద్ జన్మదినం సందర్భంగా రక్తదానం



**రాయికల్ రురల్ ఆగస్టు 25(రిపబ్లిక్ న్యూస్)**
ఎంపీ అరవింద్ ధర్మపురి పుట్టినరోజు సందర్భంగా సోమవారం నిజామాబాద్ లో రాయికల్ మండల అధ్యక్షులు ఆకుల మహేష్, మండల ప్రధాన కార్యదర్శి బండారి సాయిరాజ్ గౌడ్ రక్తదానం చేశారు .ఈ కార్యక్రమం లో మండల ఉపాధ్యక్షులు వట్టిమల్ల శ్రీనివాస్ మరియు కార్యదర్శి సబిత బూత్ అధ్యక్షులు రవికిరణ్ పాల్గొన్నారు

# ఘనంగా బీపీ మండల్ జయంతి వేడుకలు



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 25(రిపబ్లిక్ న్యూస్)**
పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మండలంలోని వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా బిందేశ్వర్ మండల్ ప్రసాద్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో యాదవ సంఘం పెద్దపెద్ద జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల నాగరాజు, మాజీ వైస్ ఎంపీపీ మేడవేణి తిరుపతి తోడేటి రాజలింగయ్య మదన్ మోహన్ కొమ్ము లచ్చయ్య విశ్వకర్మ సంఘం నాయకులు చేపూరి శేఖర్ చింతపండు శేఖర్ తమనవేని హరీష్ భాస్కర్ గౌడ నరసింహ గంగాధర రమేష్ ఆవుల రాజయ్య తదితరులు పాల్గొన్నారు

# ఆరు హామీలు వెంటనే అమలు చేయాలని తహసిల్దార్ కి మెమొరండం అందజేసిన బిజెపి నాయకులు.




**సిరికొండ 25 ఆగస్టు (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):** సిరికొండ మండల కేంద్రంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు అమోల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించినటువంటి కొత్త రేషన్ కార్డు పంపిణీ లో వైఫల్యం, మహిళలకు నెలకు 2500 ప్రకటించిన, ఇంకా ఇవ్వకపోవడంపై నిరుద్యోగ యువతీ యువకులకు 4000 నిరుద్యోగ భృతి ఇందిరమ్మ ఇండ్ల అమలులో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలపై మరియు వర్షాలతో నష్టపోయిన రైతులకు ఫసల్ భీమా అమలు చేయాలని సిరికొండ మండల కేంద్రంలో తహసీల్దార్ కూకరం కు మెమొరండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోయిన్ వాడ్.అమోల్ భోక్ అసెంబ్లీ కన్వీనర్ బాబా రావ్ పటేల్. ఎక్స్ ఎంపీపీ పెందూరు. అమృతరావ్. ఎక్స్ కోఆప్షన్ సభ్యులు కాన్వే.మాణిక్ రావు,బీజేవైఎం అధ్యక్షులు నాందేవ్, ఎంపిటిసి మారుతి, పెంట.గంగాధర్, భగవాన్, మణికంఠ, తదితరులు బిజెపి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## లీడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు ను కలిసిన దళిత నాయకులు

**శాంతిపురం**

**ఆగస్టు 25 (రిపబ్లిక్ న్యూస్)**



చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం సందిలిలిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు ను మర్యాదపూర్వకంగా కలిసిన దళిత ఉద్యమ నేత దేవరాజు మాదిగ... కుప్పం నియోజకవర్గ మాదిగ ల సమస్యల మీద చర్చ. సీ ఎం చంద్రబాబు నాయుడు మరియు ఐటి మినిస్టర్ లోకేష్ గారితో చర్చించి న్యాయం చేస్తానని హామీ.. వివరాలకెళితే చిత్తూరు జిల్లా కేంద్రంలోని భాస్కర హోటల్ నందు టిడిపి పార్టీ జిల్లా అధ్యక్షుని ఎన్నిక సందర్భంగా త్రి మెన్ కమిషన్ పరిశీలకుడుగ విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు గారిని మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం కుప్పం నియోజకవర్గంలో మాదిగల సమస్యలు అలాగే చెప్పులు కుట్టుకునే జీవించే చర్మకారుల స్థితిగతుల నుండి వివరించడం జరిగింది అందుకు సానుకూలంగా స్పందించిన లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు గారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఐ టీ శాఖ మంత్రి లోకేష్ గారితో చర్చించి న్యాయం చేస్తానని హామీ ఇస్తూ లిఆమరుకలి కొచ్చి కలవమని చెప్పారులిఅనిదేవరాజు మదిగా గరు వారిబృందం తెలియజేశారు..

# ఆత్మీయ కలయిక

**మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ని అమెరికాలో మర్యాదపూర్వకంగా కలిసి జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ నాయకులు గుజ్జుల మచ్చేందర్**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 26రిపబ్లిక్ న్యూస్లి**
అమెరికా పర్యటనకు వెళ్ళి లిమాజీ భారీ నీటి పారుదల మరియు సమాచార సాంకేతిక శాఖ మంత్రి వర్యులు, పార్టీ సీనియర్ నాయకులు శ్రీ. పొన్నాల లక్ష్మయ్య ను మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిస్థితులను అధికార పార్టీ ప్రజావ్యతిరేక విధానాలు పాలన వ్యవస్థపై సమాచించారు... చర్చించిన జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు గుజ్జుల మచ్చేందర్.శ్రీ పొన్నాల లక్ష్మయ్య 1968లో అమెరికా వెళ్లి ఒక్లహోమా స్టేట్ యూనివర్శిటీ నుండి మెకానికల్ ఇంజనీరింగ్లో మాస్టర్స్ పూర్తి చేసి, అనంతరం నాసా లో శాస్త్రీయ సేవలు అందించారు.తరువాత స్వదేశానికి తిరిగి వచ్చి, "జల యజ్ఞం" ద్వారా 75కి పైగా ప్రధాన నీటి పారుదల ప్రాజెక్టులను ప్రారంభించి,లక్షల ఎకరాలకు నీరందించేలా విశిష్ట ప్రణాళికలు రూపొందించారు. అదేవిధంగా, మీసేవ కేంద్రాల ద్వారా వందలాది ప్రభుత్వ సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి, తెలంగాణను డిజిటల్ పాలనలో ఆదర్శ రాష్ట్రంగా నిలిపారు.ఈ ఆత్మీయ సమావేశంలో, గత తెలంగాణ ఉద్యమం,వర్తమాన రాజకీయ పరిణామాలు, భవిష్యత్తు రాష్ట్ర దిశ వంటి కీలక అంశాలపై గుజ్జుల మచ్చేందర్ మరియు శ్రీ పొన్నాల లక్ష్మయ్య గారు విస్తృతంగా చర్చించారు.గుజ్జుల మచ్చేందర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ"పొన్నాల గారి అనుభవం, దూరదృష్టి,ప్రజా సేవా తపన నూతన తరానికి దారిదీపం వంటివి" అని పేర్కొన్నారు.

## ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**పెద్దపల్లి 25 ఆగస్టు (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):**
పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని ఓదెల మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు మరియు శాసనమండలి సభ్యులు భాను ప్రసాద్ రావు లతో కలిసి పాల్గొన్నారు ఈ సమావేశంలోమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఓదెల మల్లన్న దేవుడు చాలా శక్తివంతుడు అని, ఆలయం చరిత్రాత్మక ప్రాముఖ్యత కలిగినదని, మరియు స్థానిక ప్రజల ఆధ్యాత్మిక, సాంస్కృతిక జీవితంలో ఆలయ ప్రాముఖ్యత ముఖ్యమైనదని వివరించారు ఆలయ కమిటీ యొక్క బాధ్యతలను మరింత సమర్థవంతంగా నిర్వర్తించేందుకు, మరియు ఆధ్యాత్మిక, సాంస్కృతిక వరంపరలను ముందుకు తీసుకెళ్లేందుకు ఆలయ కమిటీకి సూచించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ లింగయ్య గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ సారయ్య తమ్మనవేని ఓదెల సంజనేని రాజేందర్ ధారబోయిన సర్పంచ్ వేల్పుల నాగరాజు జంగ మహేందర్ కొమ్ము లచ్చయ్య పురుష గట్టయ్య మద్దెల గట్టు యాదవ్ ఆలయ కమిటీ పాలకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు

# ఇటిక్యాలు రామారావు పల్లెలో గల బ్రిడ్జి పనులు ఎప్పుడు పూర్తి చేస్తారు

## రామారావు పల్లె గ్రామస్తులు







**రాయికల్ రురల్ ఆగస్ట్ 25 (రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల రామారావు పల్లె ఇంతవరకు పూర్తి కాలేదని గ్రామస్తుల అర్పిస్తున్నారు ఆరోపిస్తున్నారు భారతి నిర్మాణం నిర్మల్ ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన పథకం కింద తొమ్మిది కోట్లతో తారీకు 8 ఫిబ్రవరి 2022 మంజూరు కాగా మూడు సంవత్సరాలలో ఇంతవరకు అది పూర్తి కాకపోవడం విచారణ వ్యక్తము చేశారు 8,2 2న 2022 రా రం వి జి. ఆర్. ఎం ఇన్ రా రా ప్రాజెక్టు హైదరాబాద్ తీసుకొని కాంట్రాక్టు తీసుకొని ఇంతవరకు పనులు పూర్తికాలేవని కేవలం నెలలోపే పూర్తి చేస్తామని మూడు సంవత్సరాల ఆరు నెలల కావస్తుంది ఇంతవరకు పనులు పూర్తి కాలేదు ఇట్టి ప్రాజెక్టు భూపతిపూర్ ఎక్స్ రోడ్ నుండి మూటపెల్లి ఇటిక్యాల్ రామారావు పల్లె గ్రామాలు కలుపుతున్న రోడ్డు దాంబర్ రోడ్డు వేయాలి కానీ మధ్యనే పనులు ఆపి పూర్తి చేయలేకపోయారు కాంట్రాక్టర్ అసమర్థతతో రోడ్డును పూర్తి చేయలేకపోయాను ఇంతవరకు కాంట్రాక్టర్ వర్షాకాలంలో కూడా రామారావు పల్లెకు పోవాలంటే రోడ్డు సరిగా లేక బురదలో బురదల నరకం నరకం చూస్తూ ఉన్నారని ఇప్పటికైనా రోడ్డును అలాగే బ్రిడ్జిని పూర్తి పనులు చేసి ప్రారంభిస్తారని ప్రజల ఆశిస్తున్నాను ఇక్కడ రామారావు పల్లె నుండి సాతారం కిలోమీటర్ 00 మీటర్లు 800 మీటర్లు



రోడ్డు వేయలేరని చేయాలని తప్పనిసరిగా ఆ రోడ్డు సాతారం నిర్మించాలని గ్రామస్తులు రాయికల్ పట్టణ ప్రజలు ఇటిక్యాల ప్రజలు ప్రత్యేకంగా మెట్పల్లి పోవాలంటే 5 కిలోమీటర్ల రోడ్డు తక్కువ అయితాదని విషయాన్ని నిజామాబాద్ పార్లమెంటరీ సభ్యులు ఎంపీ ధర్మపురి అరవింద్ గారిని అలాగే స్థానిక డాక్టర్ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను ఈ గ్రామాల ప్రజలు కోరుతున్నారు

## ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు గెజిటెడ్ కల్పించాలి..

### జిహెచ్ఎం ఉదయ్ భాస్కర్ ఉద్యోగ విరమణ సందర్భంగా ఘన సన్మానం, భగవద్గీత ప్రదానం... ఆర్.యు.పి.పి రాష్ట్ర సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్...

**రాయికల్ రురల్ ఆగష్టు 25 (రిపబ్లిక్ న్యూస్)**




జగిత్యాల్ జిల్లాలోని రాయికల్ మండల్ కేంద్రంలో ఆలూరు ప్రభుత్వానికి ఎలాంటి ఆర్థిక భారం లేని గెజిటెడ్ హెూదా ను 24 సంవత్సరాల సర్వీసు పూర్తయిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు గెజిటెడ్ హెూదా కల్పించాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ అన్నారు. ఆలూర్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మండలోజు ఉదయ్ భాస్కర్ ఉద్యోగ విరమణ మహెూత్సవ సందర్భంగా ఆయనను ఆర్.యు.పి.పి రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్, చిలుక మర్రి మురళీ మనోహర చారీ, జె గంగనర్సయ్య, యం, బన్న, మోర నరహరి, గాజుల శ్రీనివాస్, తిరుమల మల్లేష్ లు ఘనంగా శాలువాతో సత్కరించి భగవద్గీత ప్రదానం చేశారు. ఆయన ఉపాధ్యాయ జీవితంలో చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ సందర్భంగా స్వామి యాదవ్ మాట్లాడుతూ 1/2005 అక్ట్ రద్దు చేసి భాషోపాధ్యాయులకు నియామకం తేది నుండి నోషనల్ సర్వీస్ ప్రొటెక్షన్ కల్పించాలని, 24 సంవత్సరాల సర్వీసు పూర్తి అయిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు గెజిటెడ్ హెరీదా కల్పించాలని, ప్రాథమిక పాఠశాలల్లో హిందీని ప్రవేశపెట్టి తెలుగు హిందీ పండితులను నియమించాలని కోరారు.

## గణపతి మంటప నిర్వాహకులకు సూచనలు సలహాలు

**రాయికల్ రురల్ ఆగష్టు 25 (రిపబ్లిక్ న్యూస్)**



వినాయక చతుర్థి నవరాత్రులు ప్రారంభం కానున్న నేపథ్యంలో రాయికల్ మండలంలోని బోర్నపెల్లి చింతలూరు ఒడ్డెలింగాపూర్ దావన్ పెల్లి తదితర గ్రామాల పురోహితులు చెరుకు మహేశ్వర శర్మ గణపతి మంటప నిర్వాహకులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. శాస్త్ర ప్రకారం ఈ విశ్వావసు నామ సంవత్సరము 27వ తేదీ బుధవారం రోజున మధ్యాహ్నము 2.16 ని " వరకు చవితి తిథి ఉంది .కావున ఉదయం ఐదు గంటల నుండి ఆ లోపున గణపతి ప్రతిమను మంటపం లో పెట్టడం ఉత్తమము. సాధ్యం కానట్లయితే సాయంత్రం ఐదు గంటల వరకు అప్పటికి సాధ్యం కానట్లయితే రాత్రి 8 గంటల లోపు పెట్టాలని తెలిపారు.రాత్రి 10 తర్వాత ఎప్పుడు పడితే అప్పుడు అర్ధరాత్రి పెట్టడం గణపతి ప్రతిమను మంటపం లో పెట్టడం శాస్త్ర విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. మన ధర్మమును కాపాడుదాం.గణపతి మంటపముల వద్ద ప్రవచనములు భక్తి గీతములు మాత్రమే పెట్టడము ధర్మం. మన హిందూ ధర్మమును కాపాడాల్సిన బాధ్యత యువత పై మన అందరి పైన ఉందని పురోహితులు చెరుకు మహేశ్వర శర్మ వివరించారు .అట్లే ఈ సంవత్సరం సెప్టెంబర్ 7వ తేది ఆదివారం భాద్రపద శుద్ధ పౌర్ణమి రోజున చంద్రగ్రహణం ఉన్నందువల్ల గణపతి నిమజ్జనం గురువారం శుక్రవారం శనివారం వరకు మాత్రమే చేయాలని సూచించారు.ఆదివారం గ్రహణం ఉన్నందువల్ల శనివారం రాత్రి వరకు గణపతి నిమజ్జనాలు పూర్తి చేసుకోవాలని కోరారు అన్యదా భావించకుండా శాస్త్ర పద్ధతి ప్రకారం ఈసారి గణపతి నవరాత్రులు చేసుకుందామని చెరుకు మహేశ్వర శర్మ వివరించారు .

## బిజెపి బూత్ స్థాయి సభ్యుల కుటుంబాలకు అండగా అర్విండ్ ధర్మపురి పౌండేషన్



**మల్లాపూర్, అగష్టు 25(రిపబ్లిక్ న్యూస్)**
నిజామాబాద్ పార్లమెంటు పరిధిలోని కోరుట్ల అసెంబ్లీ సెగ్మెంట్ లో బిజెపి కార్యకర్తలకు ధర్మపురి అరవింద్ ఫౌండేషన్ బాసటగా నిలుస్తుంది. ఈ సందర్భంగా నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన బిజెపి బూత్ స్థాయి సభ్యులు ఎద్దండి సత్యం, (రేగుంట), లవంగ శివ(మల్లాపూర్), మాదం నాగరాజు (గొర్రెపల్లి), వన్నెల మదు (కుస్తాపూర్)ల కుటుంబ సభ్యులకు అర్విండ్ ధర్మపురి ఫౌండేషన్ "బూత్ స్థాయి సభ్యుల సంక్షేమ నిధి" నుండి రూ. (1,80,000/-) ఒక లక్ష ఎనభై వేల రూపాయల చెక్కులను మల్లాపూర్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, ఐ.టి.సెల్ కోరుట్ల అసెంబ్లీ సెగ్మెంట్ కన్వీనర్ బండారి వెంకటేష్ యాదవ్, బూత్ అధ్యక్షులు సుధగోని శ్రీనివాస్, తాటిపాముల గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన మాజీ ఎమ్మెల్యే



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 26రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలం జంగి (%దీ%) గ్రామానికి చెందిన తోట రాములు గారికి 18,000 రూపాయలు. మరియు గొల్ల రుక్మిణి గారికి 15,000 రూపాయల వారి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను వారికి అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు కంగ్టి మండల ఉపాధ్యక్షుడు దత్తు రావ్, అంజయ్య చారి,ఈశ్వర్ రావు,శివాజీ రావ్,మక్త వెంకట్ రెడ్డి,పోల్కం కిష్టయ్య ,శ్రీనివాస్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## క్రీడలతోనే విద్యార్థులకు శారీరక వికాసం

### - తహసీల్దార్ ఉదయ్ కుమార్





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగష్టు 25(రిపబ్లిక్ న్యూస్)** విద్యార్థులకు క్రీడలతోనే మానసిక ఉల్లాసం, శారీరక వికాసం కలుగుతుందని, అందుకోసమే మండలస్థాయిలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని తహసీల్దార్ ఉదయ్ కుమార్ అన్నారు. సోమవారం రోజు తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ నంది మేడారం బాలురు పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ధర్మారం మండల స్థాయి అండర్ 17 మరియు అండర్ 14 బాలికలు ధర్మారం మండలంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులకు క్రీడాపోటిలను తహసీల్దార్ ప్రారంభించారు. సుమారుగా 250 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు.ఈ పోటీలను మండల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ చైర్మన్ ఎంఈఓ పి. ప్రభాకర్ తహసిల్దార్ ఉదయ్ కుమార్ సంయుక్తంగా పోటీలను ప్రారంభించి క్రీడలలో రాణించాలని అలాగే గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో ప్రవీణ్ కుమార్ స్థానిక ప్రిన్సిపాల్ విద్యాసాగర్ నంది మేడారం జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వసంత దొంగతుర్తి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు,వేణుగోపాల్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ధర్మారం మండల కార్యదర్శి తుమ్మల సౌజన్య వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్,గౌతమ్,కుమార్,కొమురయ్య,స్రవంతి,మమత,పుష్పలత,నర్మదా, రాజశేఖర్,సురేష్ తదితరులు పాల్గొన్నారు

## తాండూరు ఆర్టిసి డిపోను సందర్శించిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఖుస్రు షా ఖాన్



**తాండూరు ఆగస్టు 25 (రిపబ్లిక్ న్యూస్)**
తాండూరు ఆర్టీసి డిపోను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఖుశ్రు పాషా సోమవారం తాండూరు డిపో ను సందర్శించారు. తాండూర్ డిపోలో రవాణా సౌకర్యం గల ప్రాంతాలకు బస్సులు ఎన్ని నడుస్తున్నాయి, ఏయే ప్రాంతాలకు బస్సు సౌకర్యం ఉందని, ఎక్కువగా ఆదాయం వచ్చే ప్రాంతాల వివరాలను డిపో మేనేజర్ సురేష్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. తీర్థయాత్రలు, ఇతర కార్యక్రమాలకు ప్రయాణీకుల కోరిక మేరకు రద్దీ కి అనుగుణంగా ప్రత్యేక బస్సులను నడిపించాలని ఆదేశించారు. ప్రయాణీకుల కు ఇబ్బందులు కలగకుండా సమయానికి బస్సులు నడిపించాలని అన్నారు . సంస్థ ఆదాయ మార్గం పెంచేందుకు అందరూ కార్మికులు కృషి చేయాలన్నారు. అనంతరం డిపోలో మొక్కలు నాటారు. అతని వెంట డిపో మేనేజర్ సురేష్ కుమార్, డిపో సిబ్బందితదితరులు ఉన్నారు.




## బూత్ స్థాయి కార్యకర్తలకు చెక్ అందజేత

**రాయికల్ రూరల్ ఆగష్టు 25(రిపబ్లిక్ న్యూస్)**



నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు డి.అరవింద్ స్థాపించిన అరవింద్ ఫౌండేషన్ నుండి బూత్ స్థాయి కార్యకర్తల సంక్షేమ నిధి ఫౌండేషన్ నుండి రాయికల్ పట్టణానికి చెందిన 31 వ బూత్ అధ్యక్షులు దాసరి సంతోష్ ఇటీవల నూతన గృహ ప్రవేశం చేసినందుకుగాను అరవింద్ ఫౌండేషన్ నుండి 20వేల రూపాయల చెక్కు అందించడం జరిగింది దీనిలో భాగంగా బూత్ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ ఉంటు తన సొంత కుటుంబంలో సభ్యులుగా చూసుకుంటూ వారికి తోడుగా నిలుస్తున్నందుకు పార్లమెంట్ సభ్యులు అరవింద్ గారికి రాయికల్ పట్టణ శాఖ నుండి ధన్యవాదాలు తెలుపుతూ ఈ కార్యక్రమంలో రాయికల్ బిజెపి పట్టణ అధ్యక్షులు కురుమ మల్లారెడ్డి ప్రధాన కార్యదర్శులు కూనారపు భూమేష్ జిల్లా కార్యదర్శి సూరతాని భాగ్యలక్ష్మి నాయకులు మచ్చ నారాయణ శక్తి కేంద్రం ఇన్చార్జి పటేల్ రాము గారు పాల్గొనడం జరిగిందిద

## డీలర్ల కమిషన్ వెంటనే చెల్లించాలి

### నిరసన వ్యక్తం చేసిన రేషన్ డీలర్లు






**తాండూర్ ఆగస్టు 25( రిపబ్లిక్ న్యూస్)**తమకు చెల్లించాల్సిన ఐదు నెలల కమిషన్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తాండూర్ డివిజన్ కు సంబంధించిన రేషన్ డీలర్లు నిరసన వ్యక్తం చేశారు. తాండూర్ డివిజన్ పరిధిలోని యాలాల్,పెద్దేముల్ బషీరాబాద్ తాండూర్ తహసిల్దార్ కార్యాలయ వద్ద నిరసన వ్యక్తం చేసిన అనంతరం వినతి పత్రాలను అందించారు ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు రమేష్ సింగ్, ప్రకాష్, అంజప్పలు మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రేషన్ డీలర్లు ప్రతినెల పారదర్శకంగా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని కానీ గత ఐదు నెలలుగా ప్రభుత్వం మాకు రావాల్సిన కమిషన్ అందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మూడు నెలల బియ్యం పంపిణీ ఉదయం నుంచి సాయంత్రం వరకు పంపిణీ చేశామని అన్నారు. గత ఐదు నెలలుగా కమిషన్ రాకపోవడంతో మేము ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నామని ప్రభుత్వం వెంటనే స్పందించి మాకు రావాల్సిన కమిషన్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కు చెందిన రేషన్ డీలర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన 10మంది యువకులు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 26రిపబ్లిక్ న్యూస్**



నారాయణఖేడ్ నియోజకవర్గంసిర్గాపూర్ మండల కేంద్రానికి చెందిన సుమారు పదిమంది యువకులు బాలరాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్,సమక్షంలో చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు మాజీ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రావు పాటిల్, గ్రామ పార్టీ అధ్యక్షులు యాదవరావు పాటిల్, %వీదీ=% యువసేన తాలూకా అధ్యక్షులు కిరణ్ రావు పాటిల్, నర్సాగౌడ్,రాజా గౌడ్, రమేష్,మాజీ వార్డు సభ్యులు రమేష్, అంజా గౌడ్ తదితరులు ఉన్నారు.

# మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలి

### కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు కోరుట్ల ప్రెస్ క్లబ్ - ఐఎంఏ సంయుక్త ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం








కోరుట్ల టౌన్, ఆగస్ట్ 25 (రిపబ్లిక్ న్యూస్)
మున్ముందు మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు కోరుట్ల ప్రెస్ క్లబ్ - ఐఎంఏ ప్రతినిధులను కోరారు. సోమవారం కోరుట్ల పట్టణంలోని కల్లూరు రోడ్డు గుంటుక జ్ఞానేశ్వర్ ఫంక్షన్ హాల్ లో కోరుట్ల ప్రెస్ క్లబ్ - కోరుట్ల ఐఎంఏ సంయుక్త ఆధ్వర్యంలో రెనే హాస్పిటల్ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఉచిత మెగా వైద్య శిబిరాన్ని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, మున్సిపల్ కమిషనర్ రవీందర్ గౌడ్, ఐఎంఏ రాష్ట్ర నాయకులు డాక్టర్ అనుప్ రావు, ఐఎంఏ పట్టణ అధ్యక్షులు రేగొండ రాజేష్, కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్, టీయూడబ్ల్యూజే ఐజేయు 143 జగిత్యాల జిల్లా అధ్యక్షులు షికారి రామకృష్ణ, టీయూడబ్ల్యూజే 143 రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుల రాంగోపాల్ లతో కలిసి ప్రారంభించారు. సుమారు 300 మందికి ఉచితంగా బిపి, షుగర్, ఈసీజీ, టెస్టులు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ వర్షాకాలంలో ఎక్కువ శాతం దోమ కాటుకు గురై డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా జ్వరాలతో పాటు ఇతర సమస్యలతో ఎక్కువ మంది బాధపడుతున్న సమయంలో కోరుట్ల ప్రెస్ క్లబ్, ఐఎంఏ సంయుక్తంగా ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం హర్షణీయం అన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేయడం అభినందనీయమన్నారు. గతంలో కూడా కోరుట్ల ప్రెస్ క్లబ్, కోరుట్ల ఐఎంఏ ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారని, ఇదే స్ఫూర్తికి కొనసాగిస్తూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుకు కృషి చేసిన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్ ను ప్రత్యేకంగా అభినందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ గౌడ్, కోరుట్ల ఎస్సై చిరంజీవి, ఐఎంఏ రాష్ట్ర నాయకులు డాక్టర్ వై.అనుప్ రావు, ఐఎంఏ కోరుట్ల పట్టణ అధ్యక్షులు డాక్టర్ రేగొండ రాజేష్, డాక్టర్ అన్వేష్, డాక్టర్ కెమార్క్స్ అధ్యక్షురాలు స్వాతి అనూప్, డాక్టర్ గీత ఇంద్రనీల్, రెనే ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ సమీర్, కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఆకుల మల్లికార్జున్, ఉపాధ్యక్షులు సలీం ఫారూఖి, టియుడబ్ల్యుజె 143 జగిత్యాల జిల్లా అధ్యక్షులు షికారి రామకృష్ణ, టియుడబ్ల్యూజే 143 రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుల రాంగోపాల్, ఇలియాస్ ఖాన్, చౌల నవీన్, సామల్ల శ్రీనివాస్, మోబిన్, సాజిద్ అలీ, రాజేందర్, మిట్టపల్లి రమణ, వంగ ప్రభాకర్, పోతుగంటి వెంకటేశ్వర్లు, గొడికే రాజు, మునవీర్, చిరంజీవి, మహమ్మద్ అలీ, గజం శంకర్, అల్లె సతీష్, గంగాధర్, నామాల రాకేష్, చిట్యాల సాయి, అశోక్, లక్ష్మణ్, నంద్యాడపు శ్రీనివాస్, రాజారమేష్, పరంధాం, మర్రి సంతోష్, బలిజ సంతోష్, విజయ్, జిల్లా శ్రీనివాస్ తదితర ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా అర్జీలను వేగవంతంగా జాగ్రత్తగా పరిష్కరించండి

## ప్రజా అభిప్రాయ సేకరణను వేగవంతం చేయండి -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల, ఆగస్టు, 25 (రిపబ్లిక్ న్యూస్) :-** ప్రజా అర్జీలను వేగవంతంగా జాగ్రత్తగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అధికారులను ఆదేశించారు.
సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ అర్జీలను స్వీకరించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రజా పరిష్కార వేదికకు వచ్చే అర్జీదారుల సమస్యలను అధికారులు నాణ్యతతో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజా అభిప్రాయ సేకరణకు సంబంధించి బండి ఆత్మకూరు, నందికొట్కూరు, నంద్యాల, గోస్పాడు, బనగానపల్లె, చాగలమర్రి మండలాల్లో ఎక్కువ శాతం పెండింగ్ ఉన్నాయని వాటిని త్వరితగతిన పరిష్కరించేలా చూడాలన్నారు. రీఓపెన్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి అర్జీదారుడి సంతృప్తి పెంచేలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రీఓపెన్, గడువులోపల అర్జీలపై నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయం




నుండి సమీక్ష చేయడం జరుగుతుంది కాబట్టి వాటి పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని దరఖాస్తులు**

1. కోయిలకుంట్ల మండలం, వల్లంపాడు గ్రామానికి చెందిన కత్తి వెంకట సుబ్బయ్య తనకు 44 శాతం వైకల్యం ఉందని తనకు వికలాంగుల పెన్షన్ మంజూరు చేసేలా చూడాలని కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.
2. రుద్రవరం మండలం, కోటకొండ గ్రామానికి చెందిన జె.రోజమ్మ వారికి 22/2బి సర్వే నెంలో రెండు ఎకరాల పొలం ఉందని, కానీ ఆన్లైన్ లో ఒక ఎకరా పొలం వేరే వ్యక్తి పేరు మీద నమోదు అయ్యిందని తమ పొలాన్ని తమకు ఇప్పించాల్సిందిగా జిల్లా కలెక్టర్ కు అర్జీ సమర్పించారు. 3. బేరంచర్ల మండలానికి చెందిన ఆర్.నాగమ్మ తన భర్త చనిపోయి సంవత్సర కాలం అయ్యిందని తనకు వితంతు పెన్షన్ మంజూరు చేసేలా చూడాలని కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.

ఇంకా ఈ కార్యక్రమంలో 334 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. సదురు సమస్యలన్నింటినీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.
సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ క లెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మార్క్ఫెడ్ యూరియా గోడౌన్ ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

## ఎంఆర్పి ధర కట్టే అధికంగా విక్రయిస్తే కఠిన చర్యలు

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల, ఆగస్టు, 25 (రిపబ్లిక్ న్యూస్) :-** జిల్లాలో నిల్వ ఉన్న యూరియా లభ్యతపై మార్క్ఫెడ్ గోడౌన్ జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆకస్మికంగా తనిఖీ చేశారు.సోమవారం స్థానిక అయ్యలూరిమెట్టలోని మార్క్ఫెడ్ రేఖా గోడౌన్ లో నిల్వ ఉంచిన యూరియా నిల్వలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముందుగా....మార్క్ఫెడ్ కు సంబంధించిన రేఖా గోడౌన్స్ లో నిల్వ ఉంచిన యూరియా నిల్వలను కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలో అవసరమైన గ్రామాలకు యూరియా ఎటువంటి కొరత లేకుండా సరఫరా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఎరువుల దుకాణలలో మరియు ప్రాథమిక పరపతి సంఘాలు రైతు సేవా కేంద్రాలలో యూరియా అమ్మకాలను డిబిటిలో నమోదు చేయించాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడా కూడా ఎంఆర్పి ధరల కంటే అధిక ధరలకి విక్రాయించినా, కృత్రిమ కొరత సృష్టించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాకు త్వరలో దాదాపు 2300 మెట్రిక్ టన్నుల యూరియా రానుందని కావున రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్న విషయాన్ని రైతులకు తెలియజేయాలన్నారు.జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత శాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

# రైతుల సంక్షేమమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ ధ్యేయం

## : ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి

## ఆత్మకూరు పట్టణంలో ఘనంగా శ్రీశైలం నియోజకవర్గ రైతు సంబర సభ..

**ఆత్మకూరు టౌన్ ఆగస్టు 26( రిపబ్లిక్ న్యూస్) :** పట్టణంలో శ్రీశైలం నియోజకవర్గం రైతు సంబర సభను సోమవారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో నుండి రైతన్నలు పెద్ద ఎత్తున తరలివచ్చారు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ట్రాక్టర్లతో పెద్ద ఎత్తున ర్యాలీని నిర్వహించారు అనంతరం ధాన్యంతో సీఎం చంద్రబాబు నాయుడు కి రైతులు, ఎన్డీయే కూటమి శ్రేణులు అభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారుసూపర్ సిక్స్ - సూపర్ హిట్.. ఇచ్చిన హామీలను నెరవేర్చే దమ్మున్న నాయకుడు చంద్రబాబు నాయుడు అని కొనియాడారుఅన్నదాత సుఖీభవ పథకంలో అందిస్తామన్న రూ. 20వేలల్లో మొదటి విడత రూ.7,000/- అందించి మాట నిలబెట్టుకున్నాం. అంతేకాకుండా
తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, పెన్షన్ల పెంపు, మెగా డీఎస్సీ వంటి ఎన్నో గొప్ప కార్యక్రమాలు నెరవేర్చాము అన్నారు
అనంతరం ఘనంగా ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ పాలక మండలి మరియు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ప్రమాణస్వీకారం నిర్వహించారు.



# రైతులకు యూరియా సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

## ముస్తపల్లె రైతుసేవా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ సి .విష్ణు చరణ్

**ఆత్మకూరు, ఆగస్టు, 25 : రి పబ్లిక్ న్యూస్)-** మండలంలోని రైతులకు యూరియా సమస్య తలెత్తకుండా తగు చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ పేర్కొన్నారు. సోమవారం జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ ఆత్మకూరు మండలం, ముస్తపల్లె గ్రామంలోని రైతు సేవా కేంద్రం, వసుంధర ఎరువుల దుకాణంలో నిల్వ ఉంచిన యూరియా నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతులందరికీ సరిపడా యూరియా అందజేయడం జరుగుతుందన్నారు. యూరియా సరఫరాలో



రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రతి ఒక్కరికి యూరియా ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు పంటకు సరిపడా యూరియా మాత్రమే వాడాలని యూరియాను అధిక మోతాదులో వాడి పంట దిగుబడి కోల్పోరాదన్నారు. ప్రభుత్వం ఏ సీజన్ కు సంబంధించి ఆ సీజన్లో రైతులకు సరిపడా యూరియా అందజేయడం జరుగుతుందని రైతులు రబి సీజన్ కు సంబంధించి ముందుగానే యూరియా తీసుకోవాల్సిన అవసరం లేదన్నారు. రైతుల నుంచి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా యూరియా సక్రమంగా సరఫరా చేయాలని ఆర్ఎస్కే సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి హేమలత, రైతు సేవా కేంద్రం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ ఆగిపోయిన మోడల్ స్కూల్ బస్సు

## విద్యార్థులకు తప్పని అవస్థలు

**బండి ఆత్మకూరు, ఆగస్టు 25, (రిపబ్లిక్ న్యూస్):-** మోడల్ స్కూల్ విద్యార్థుల అవస్థలు అన్ని ఇన్ని కావు. కాలం చెల్లిన బస్సులతో విద్యార్థులు నానా అవస్థలు పడాల్సి వస్తుంది. గత నాలుగు రోజుల వ్యవధిలోని మళ్లీ మోడల్ స్కూల్ బస్సు ముందుకు వెళ్లకుండా మోరాయించడంతో విద్యార్థులు బ్యాగులు సంగతి వేసుకొని బస్టాండ్ కు నడుచుకుంటూ వచ్చారు. అంతేకాకుండా దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన విద్యార్థులు రాత్రి 7 గంటల వరకు పాఠశాలలోనే బస్సు కోసం వేచి చూస్తూ ఉన్నారు. అంతకుముందు విద్యార్థులను తీసుకువెళ్లిన బస్సు తిరిగి




వచ్చేంతవరకు పాఠశాలలోనే విద్యార్థులు వేచి ఉన్నారు. అప్పటికే కళాశాల ప్రిన్సిపల్ సయ్యద్ అబ్దుల్ రఫీ విద్యార్థులతో కలిసి బస్సును ముందుకు తోశారు. అయినప్పటికీ బస్సు ముందుకు కదలకపోవడంతో రైతుల దగ్గరికి వెళ్లి ట్రాక్టర్ తీసుకువచ్చి బస్సును ట్రాక్టర్ కి కట్టి ముందుకు లాగిన ఇంజిన్ స్టార్ట్ కాకపోవడంతో చేసేదేమీ లేక విద్యార్థులు 7 గంటల వరకు పాఠశాలలోనే వేచి ఉండి ఆటోల్లో, కాలినడకన వెళ్లారు. మిగిలినవారు మొదటి టిప్పు వెళ్లిన బస్సు వచ్చేంతవరకు ఆగి అదే బస్సులో ఇంటికి చేరారు. అప్పటికి రాత్రివేళ కావడంతో విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు విద్యార్థి బస్సు పై దృష్టి సారించి మళ్ళీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ఆగస్టు 28 వ తేదీ నంద్యాల జిల్లా స్థాయి చెస్ పోటీలు

## రాపిడ్ అండ్ బ్లిట్జ్ ప్రత్యేక విభాగాలలో( ఏ వయస్సు వారైనా పాల్గొనవచ్చు)

## సెప్టెంబర్ 13 , 14 వ తేదీలలో నంద్యాల జిల్లాలోనే జరగబోవు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే నంద్యాల జిల్లా జట్టు ఎంపిక

**నంద్యాల ఆగస్టు 26( రిపబ్లిక్ న్యూస్) :**
నంద్యాల పట్టణంలో సెప్టెంబర్ నెల 13వ, 14వ తేదీలలో ఆంధ్ర చెస్ అసోసియేషన్ %డ% నంద్యాల జిల్లా చెస్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించబోయే రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో పాల్గొనే నంద్యాల జిల్లా జట్టు ఎంపిక కోసం నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు నెల 28 వ తేదీ గురువారం ఉదయం 9 గంటల కు శ్రీ రామకృష్ణ డిగ్రీ కాలేజ్ స్వామి వివేకానంద ఆడిటోరియంలో నంద్యాల జిల్లా స్థాయి రాపిడ్ అండ్ బ్లిట్జ్ వేరు వేరు విభాగాలలో చెస్ పోటీలు నిర్వహించడం జరుగుతుంది.ఆగస్టు నెల 27 వ తేదీ సాయంత్రం 6 గంటల లోపు ఏపీ చెస్ వెబ్ సైట్ లో ఎంట్రీలు నమోదు చేసుకోవలసి ఉంటుంది.ఇతర వివరాలకు నెంబరు 9010451585. సంప్రదించే వాళ్ళని డాక్టర్ జి రవికృష్ణ కోరారు



చెస్ పోటీల కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ రవి కృష్ణ, రామ సుబ్బారెడ్డి.

# మెగా డిఎస్సీ అభ్యర్థులకు సంబంధించిన సర్టిఫికేట్ వెరిఫికేషన్ లో ఎలాంటి పొరపాట్లు జరక్కూడదు

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా -సర్టిఫికేట్ వెరిఫికేషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 25(రిపబ్లిక్ న్యూస్)**
మెగా డిఎస్సీ అభ్యర్థులకు సంబంధించిన సర్టిఫికేట్ వెరిఫికేషన్ లో ఎలాంటి పొరపాట్లు జరక్కూడదని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు..
సోమవారం నన్నూరు టోల్ ప్లాజా వద్ద శ్రీనివాస బీఎడ్ కాలేజీ, రాఘవేంద్ర బీఎడ్ కాలేజీ లో మెగా డీఎస్సీ 2025 అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ కు సంబంధించి చేసిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డీఎస్సీ వెరిఫికేషన్ కేంద్రాలకు సర్టిఫికెట్ల పరిశీల నిమిత్తం హాజరయ్యే అభ్యర్థులు ఏ చిన్న సమస్య ఎదుర్కొనడానికి వీల్లేదన్నారు. ఇంటర్నెట్, విద్యుత్ సదుపాయాలకు అంతరాయం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు...నియామక ప్రక్రియలో భాగంగా సర్టిఫికెట్ల ధ్రువీకరణ కీలకమైనదని, క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సబ్జెక్టు వారీగా ఏర్పాటు చేసిన గదులను కలియదిరిగి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు...ఉమ్మడి జిల్లాల్లో ఎంతమంది అభ్యర్థులు హాజరుకానున్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధృవీకరణ పత్రాల పరిశీలనలో వచ్చే ఇబ్బందులు, వాటిని ఎలా అధిగమించాలో కలెక్టర్ విద్యాశాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా స్థాయిలో జరుగుతున్న సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కార్యక్రమం విజయవంతంగా పూర్తి అయ్యేలా ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని కలెక్టర్



తెలిపారు..జిల్లా వ్యాప్తంగా 2600 అభ్యర్థులు ఎంపికయ్యారని, సర్టిఫికెట్ల పరిశీలన నిమిత్తం 54 బృందాలను ఏర్పాటు చేశామని, అదనంగా మరో కొన్ని బృందాలు ఉన్నాయని జిల్లా విద్యాశాఖాధికారి కలెక్టర్ కి వివరించారు. ఎంపిక జాబితా రాష్ట్రం నుంచి విడుదల కావలసిన నేపథ్యంలో ఏ క్షణాన వెరిఫికేషన్ కు ఆదేశాలు అందుతాయో వెంటనే నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని డిఇఓ కలెక్టర్ కు వివరించారు. కార్యక్రమంలో డిఈఓ శామ్యూల్ పాల్, నంద్యాల డిఈవో జనార్ధన్ రెడ్డి, డీఎస్సీ సర్టిఫికెట్ వెరిఫికేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# గణేష్ మండపాల వద్ద జాగ్రత్తలు పాటించాలి

## - తహసిల్దార్, ఎస్సై




**బండి ఆత్మకూరు, ఆగస్టు 25, (రిపబ్లిక్ న్యూస్):-** వినాయక చవితి పర్వదినం పురస్కరించుకొని గ్రామాల్లో గణేష్ ఉత్సవ కమిటీలు మండపాల వద్ద తగు జాగ్రత్తలు తీసుకోవాలని తహసిల్దార్ పద్మావతి, ఎస్సై జగన్మోహన్ లు సూచించారు. సోమవారం సాయంత్రం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులకు అధికారులు పలు కీలక సూచనలు చేశారు. గణేష్ నిమజ్జన సమయంలో డీజెలకు అనుమతి నిషేధించారని దీన్ని దృష్టిలో ఉంచుకొని ఉత్సవ కమిటీలు సహకరించాలని కోరారు. ముఖ్యంగా మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా ప్రశాంత వాతావరణంలో కార్యక్రమాలు జరుపుకోవాలని వారు కోరారు. మండపాల వద్ద ఏదైనా ఇబ్బంది కలిగితే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ సమావేశంలో మండలంలోని అన్ని గ్రామాల గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# పారదర్శకంగా రేషన్ పంపిణీ కోసమే స్మార్ట్ కార్డులు

## : ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



**తిరుపతి ఆగస్టు 25 (రిపబ్లిక్ న్యూస్)**
క్యూఆర్ కోడ్ ఆధారిత రేషన్ కార్డులను సోమవారం ఉదయం ఎన్జీఓ కాలనీలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పంపిణీ చేశారు. పాత రేషన్ కార్డుల స్థానంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం స్మార్ట్ కార్డులను ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. క్యూఆర్ కోడ్ తో రేషన్ కార్డు దారుని వివరాలు, రేషన్ ఎప్పుడు, ఎక్కడ తీసుకున్నారు అనే వివరాలు స్పష్టంగా తెలుస్తాయని ఆయన చెప్పారు. అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా రేషన్ ను పేదలకు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం మార్పుకు శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు. తిరుపతిలో 66,243 మందికి స్మార్ట్ రేషన్ కార్డులు అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. వీరికి నగరంలోని 102 చౌక దుఖాణాల ద్వారా రేషన్ ప్రతి నెలా అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. వృద్ధులకు, దివ్యాంగులకు ప్రతి నెల 26వ తేది నుంచి 31 వ తేది వరకు ఇంటి వద్దకే రేషన్ అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. అలాగే ప్రతి నెల ఒకటవ తేది నుంచి పదిహేనవ తేది వరకు రేషన్ రెండు పూటల కార్డు దారులకు అందిస్తున్నామని ఆయన తెలిపారు. కొత్త కార్డులు సెప్టంబర్ నెల నుంచి అందించనున్నట్లు ఆయన చెప్పారు. నిరంతర ప్రక్రియగా కొత్త కార్డులు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందిస్తుందని ఆయన తెలిపారు. గత వైసిపి పాలనలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ఆయన విమర్శించారు. పేదల బియ్యాన్ని అక్రమ రవాణా సాగించి కోట్ల రూపాయలు వైసిపి నాయకులు కొల్లగొట్టి పేదల కడుపు కొట్టారని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ ఓ రాజు, తహసిల్దారు సురేష్ కుమార్, ఏపి అర్బన్ డెవలప్మెంట్ ఫైనాన్స్ అండ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్ డైరకట్టర్ వూకా విజయ్ కుమార్, ఎస్సీ కార్పోరేషన్ డైరక్టర్ కుమారమ్మ, డిప్యూటి మేయర్ ఆర్సీ మునికృష్ణ, జనసేన కార్పోరేటర్స్ సికె రేవతి, కల్పనా యాదవ్, వరికుంట్ల నారాయణ, పుష్పావతి, దంపూరు భాస్కర్, రాజా రెడ్డి, మహేష్ యాదవ్, వెంకటేశ్వర్లు, తిరుత్తణి వేణుగోపాల్, దూది శివ, బాలిశెట్టి కిషోర్, అన్నారెడ్డి యువరాజ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రమేష్ నాయుడు, మునస్వామి, కెవి రమణ, సూర్యకుమారి, రాధా తదితరలు పాల్గొన్నారు.

# తిరుపతి కలెక్టరేట్‌లో లేఅవుట్ రెగ్యులైజేషన్ స్కీం పై అవగాహన కార్యక్రమం....

## లైసెన్స్డ్ టెక్నికల్ పర్సన్స్‌కు అక్రమ లేఔట్స్ పై అవగాహన...

**తిరుపతి ఆగస్టు 25 (రిపబ్లిక్ న్యూస్)**
తిరుపతి కలెక్టరేట్ సమావేశ మందిరంలో లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ కు లేఅవుట్ రెగ్యులైజేషన్ స్కీం పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీ వెంకటేశ్వర్ గారు తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తుడా వైస్ చైర్మన్ శ్రీ శుభం బాన్సల్ గారు తుడా సెక్రటరీ శ్రీకాంత్ బాబు గారు ముఖ్యంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లేఅవుట్ రెగ్యులైజేషన్ పథకం లక్ష్యాలు, నిబంధనలు, దరఖాస్తు ప్రక్రియ, మరియు టెక్నికల్ పర్సన్స్ పాత్ర పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. టెక్నికల్ పర్సన్స్ లేఅవుట్ దారులకు ఖచ్చితమైన మార్గదర్శనం ఇవ్వాల్సిన బాధ్యతను గుర్తు చేస్తూ, నిబంధనల ప్రకారం మ్యాపులు తయారుచేయడం, అప్లికేషన్లను సమర్థవంతంగా ప్రాసెస్ చేయడం గురించి అధికారులు వివరించారు.




జిల్లా కలెక్టర్ శ్రీ వెంకటేశ్వర్ గారు మాట్లాడుతూ, "అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకంలో భాగస్వాములవ్వాలన్నారు. అనధికార లేఔట్స్, అక్రమ ఫ్లాట్స్ రెగ్యులైజేషన్ కోసం ప్రభుత్వం మూడు నెలలు గడువు ఇచ్చిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.
ఈ సందర్భంగా తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ, "పట్టణాభివృద్ధిలో టెక్నికల్ పర్సన్స్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రజలకు చట్టబద్ధమైన భూమి



హక్కులు కల్పించే లక్ష్యంతో ప్రభుత్వము తీసుకొచ్చిన %LRS% పథకం విజయవంతంగా అమలు చేయడానికి సహకరించాలన్నారు. తిరుపతి చుట్టుపక్కల ప్రాంతాలలో అక్రమ లేఔట్స్ అధికమవుతున్నాయని వాటిని ఎప్పటికప్పుడు గుర్తించి తుడా అప్రూవల్ తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్, తుడా అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# దళిత భూములు పైన అగ్రకుల పెత్తందారులు డు, సుబ్బరాజుపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలంటున్న దళిత సంఘాలు

**అన్నమయ్య జిల్లా రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 25**
పెసల ఈశ్వరయ్య మాల భూమిలో దౌర్జన్యంగా ప్రవేశించి ఐదు ఎకరాలు మామిడి చెట్లను నరికిన అగ్రవర్ణసుడైన సుబ్బరాజు పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి బీఎస్పీ పార్టీ,ఆంధ్ర ప్రదేశ్ దళిత మహాసభ మాల మహానాడు డిమాండ
అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గము మండలం మాధవంపాడు హరిజనవాడ చెందిన అనే వ్యక్తికి ఐదు ఎకరాల భూమి కలదు ఉపాధి నిమిత్తం అతని దగ్గర కూలికి చేరిన సుబ్బరాజు మీ మామిడి చెట్లకు రోజు నీళ్లు పోస్తామని కుదుర్చుకొని కూలీ డబ్బులు తీసుకొని ఈరోజు దౌర్జన్యంగా మామిడి తోటలో ప్రవేశించి దురాక్రమణ చేసి కొంతమంది వ్యక్తులను కూడబెట్టుకుని ఐదు ఎకరాల్లో ఉన్న మామిడి చెట్లను నరికి వేసినాడు ఈశ్వరయ్యకు ఈ పాస్ బుక్కు వన్ బి



అడంగల్ సాగు కలదు సుబ్బరాజుకు ఎలాంటి రికార్డ్స్ లేవు కానీ కుల బలముతో దౌర్జన్యం చేస్తున్నాడు ఇతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేసి రిమాండ్ పంపాలని బహుజన్ సమాజ్ పార్టీ ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ మాల మహానాడు డిమాండ్ చేస్తున్నది అన్నమయ్య జిల్లాకు సంబంధించిన ఎస్పీ గారు జిల్లా కలెక్టర్ ఆ కుటుంబానికి అండగా నిలిచి భరోసా కల్పించాలి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు జస్టిస్ పున్నయ్య కమిషన్ చట్టమును అమలు చేసి సుబ్బరాజును అరెస్ట్ చేయమని సంబంధిత అధికారులకు ఉత్తర్వులు జారీ చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాం
ఇట్లు శివాడి గోవిందయ్య బహుజన సమాజ్ పార్టీ
కత్తి శ్రీనివాసులు ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ
ఎం కోటీశ్వరయ్య ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ
శివ కుమార్ గారూ ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ
ఈరోజు పలమనేరులో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తీవ్రంగా ఖండించడం జరిగినది పోలీసు శాఖ వారు రెవిన్యూ శాఖ వారు తగు న్యాయం చేయకపోతే ఈశ్వరయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని తెలియజేస్తున్నాం

# వినాయక చవితి పండుగ సందర్భంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

## చౌడేపల్లి ఎస్సై నాగేశ్వరరావు

**పుంగనూరు ప్రతినిధి 25 ఆగస్టు రిపబ్లిక్ న్యూస్**
చౌడేపల్లి మండలంలో గణపతి మండపాలలో నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ నాగేశ్వరరావు సూచించారు. గణపతి మండవమునకు అమర్చిన విద్యుత్ తీగలు ఎవ్వరూ అనవసరముగా ముట్టకుండా చూడవలెనని,షార్ట్ సర్క్యూట్ కాకుండా వైరు కనెక్షన్ సరిగా అమర్చి ఉండేటట్లు జాగ్రత్తలు తీసుకొనవలెనని. ఎక్కువ వేడిని ఉత్పత్తి చేసే బల్బులు వాడకూడదు.పైన కవర్ లేని హాలోజన్, లాంప్లను వాడవద్దు.కనీసం ముగ్గురు వాలంటీర్లు రాత్రిపూట మండపములో నిద్రించాలి.మండపముల సమీపమునకు పందులు, కుక్కలు మొదలగు జంతువుల రాకుండ నిరోధించవలెను, మండపము స్టేజీ క్రింద ఖాళీ స్థలమును చెక్కతో మూసి ఉంచవలెను.మండపము వద్ద ఉపాకాయలు గాని, అగ్నికి కారణమగు వస్తువులను గాని ఉండనివ్వరాదు.మండపము వద్ద జరుపు కార్యక్రమములు రోడుపై పోవు వారికి అసౌకర్యము కలిగించకుండా చూసుకొనవలెను. ఒక వాలంటీర్ జనసమూహమును క్రమబద్ధీకరించునట్లు మండప నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలి.మండపమును మూయుటకు ముందు ప్రతి రాత్రి విగ్రహము వద్ద వెలిగించి వున్న నూనె దీపముల విషయములో తగు జాగ్రత్తలు తీసుకొనవలయును.



లేనిచో దీపము క్రిందపడి అగ్నిప్రమాదం జరిగే అవకాశమున్నదని గమనించవలెను.గణేష్ మండపము వద్ద కొత్త వస్తువులు గాని, బ్యాగ్లు కాని, బ్రీఫ్ కేసులు గాని, బొమ్మలు తదితర అనుమానస్పద వస్తువులను ఉన్నచో అట్టివానిలో ప్రేలుడు పదార్థాలు వుండే అవకాశం ఉంది. అందువలన మండవ నిర్వాహకులు ప్రతిరోజు మండపమును సోదాచేసి వాటిని పరిశీలించి ఏదైన అవసరమున్నచో వెంటనే సంబంధిత పోలీసు వారికి తెలియపరచవలెను.గణేష్ మండపమునకు పూజ నిమిత్తం వచ్చే భక్తులు గాని, మరే ఇతర వ్యక్తులు గాని తను వెంట తీసుకువచ్చే లగేజ్ మరియు పార్శల్ మొదలగు వాటిని అనుమతించరాదు.మండపము దగ్గరలో ఎలాంటి వాహనాలు పార్కింగ్ చేయకుండా మండవ నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవలెను.మండపము వద్ద వాహనము ఒకరోజు కంటే ఎక్కువ కాలము పార్క్ చేయబడి వుండి అనుమానాస్పదముగా కనిపించినచో అట్టి విషయాన్ని



పోలీసువారికి తెలియజేయవలెను.కీడు తలపెట్టే వ్యక్తులపై దృష్టియుంచి వారిని దూరముగా వుంచడమే కాకుండా అట్టి వ్యక్తుల గూర్చి మండపము వద్ద డ్యూటీలో వున్న పోలీస్ సిబ్బందికి తెలియజేయాలి.నిబంధనలకు అముగుణంగా లౌడ్ స్పీకర్లను ఖచ్చితంగా రాత్రి 10 గం॥ల నుండి ఉదయం 6 గం॥ల వరకు వినియోగించరాదు.
గణేష్ మండపముల యందు పేకాట ఆడకుండా, ఎవరూ మత్తు పదార్థములు సేవించకుండా నిర్వాహకులు జాగ్రత్తపడాలి.మండపము వద్ద ఇసుక బస్తాలను నీటి బక్కట్లను అగ్ని నిరోధకముగా ఉంచవలెను.సోషల్ మీడియా మరియు వాట్సాప్ మాధ్యమాల ద్వారా వచ్చే పుకారులను నమ్మవద్దు మరియు వాటిని ఎట్టి పరిస్థితులలో ఇతరులకు ఫార్వర్డ్ చేయవద్దని చౌడేపల్లి ఎస్సై నాగేశ్వరావు పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి తెలియజేశారు.

# క్రీడా దుస్తులను పిల్లలకు బహుకరించిన ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు అల్లూరి శరత్ చంద్ర

**పుంగనూరు ప్రతినిధి 25 ఆగస్టు రిపబ్లిక్ న్యూస్**
చారాల ఉన్నత పాఠశాల యందు.. ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నటువంటి శ్రీ అల్లూరి శరత్ చంద్ర సార్ గారు తన దాతృత్వాన్ని ప్రదర్శిస్తూ పాఠశాలలోని క్రీడాకారులను ప్రోత్సహిస్తూ 10,000/- రూపాయలు విలువ చేసే క్రీడా దుస్తులను పాఠశాలకు మరియు పిల్లలకు బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి రేణుక మేడం గారు, వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీ ఆర్ రాజేంద్ర బాబు మరియు ఉపాధ్యాయులు పిల్లలు పాల్గొన్నారు.. ఇంతటి సహాయం అందించినటువంటి దాత మరియు ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు అయినటువంటి శ్రీ అల్లూరి శరత్ చంద్ర సార్ గారిని... ప్రధానోపాధ్యాయులు మరియు వ్యాయామ ఉపాధ్యాయుడు ఇతర ఉపాధ్యాయులు అందరూ కలిసి దుస్సాలవతో సన్మానించడం జరిగింది....



# హెచ్చరిక బోర్డు లు సైతం పీకేసి సాగుచేసిన ఆక్రమణదారులు



**చౌడేపల్లి ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ )ఆగస్టు 25** చౌడేపల్లి మండలంలోని కాటిపేరి గ్రామ పంచాయతీ నందు చెరువు ఆక్రమణ గురించి పీజీఆర్ఎస్ లో జి.కుమార్ రెడ్డి ఫిర్యాదు చేశారు. దానిని అనుసరించి మండల రెవెన్యూ సిబ్బంది సర్వే చేయగా చెరువు 20 సెంట్లు 195 సర్వేనెంబర్ నందు వంక పరంబోకు 56 సెంట్లు ఆక్రమించుకొని అందులో పెద్ద పెద్ద బావులు తవ్వి చెరువుకి నీరు చేరకుండా నిలుపుదల చేశారు. సదర గ్రామానికి చెందిన గంగిరెడ్డి గారి గంగిరెడ్డి కుమారులైన జి అమర్నాథ్ రెడ్డి జి రాజారెడ్డి జి చంద్రారెడ్డి అనువారు రెవిన్యూ సిబ్బంది అమర్చిన శిలాఫలకమును తొలగించి దౌర్జన్యముగా చెరువాక్రమణ చేసి వరి పైరు సాగు చేయుచున్నారు రెవిన్యూ సిబ్బంది అమరచన శిలాఫలకమను తొలగించిన చెరువును ఆక్రమించిన చౌడేపల్లి మండల తహసిల్దార్ కానీ గ్రామ రెవెన్యూ అధికారి గాని ఎలాంటి చర్యలు లేవు, సదరు ఆక్రమణ దారులపై రెవిన్యూ సిబ్బంది కి పిర్యాదు చేయగా తాహాశిల్దార్ తో పాటు, వి. ఆర్. ఓ మల్లికార్జున రెడ్డి, పోలీస్ సిబ్బంది సంఘటన స్థలం పరిశీలించి నిలుపుదల చేయాలని ఎంతవారించినసూ, ఆక్రమణదారులు పెడ చెవిన వరినాట్లు వేశారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు చొరవ చూపి వెంటనే ఆక్రమణదారులపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుచున్నారు.

# ఆర్వీటి బాబు చే వినాయక విగ్రహాల బహుకరణ





**పుంగనూరు ప్రతినిధి 25 ఆగస్టు రిపబ్లిక్ న్యూస్** పుంగనూరు తెలుగుదేశం పార్టీ నాయకుడు ఆర్వీటి బాబు ఆధ్వర్యంలో యువతకు వినాయకుల విగ్రహాలను బహుకరించారు. పుంగనూరు, పలమనేరు నియోజకవర్గాల్లోనీ గల యువతకు దాదాపు 500 విగ్రహాలను బహుకరించారని ఆర్వీటి బాబు వర్గాలు తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ ప్రాంతాల్లో నుంచి వచ్చిన యువకులు వినాయక విగ్రహాలను తీసుకెళ్లారు. వినాయక చవితి ఖర్చుతో కూడుకున్న పండుగ కాబట్టి, విగ్రహాలను బహుకరిస్తున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యక్తిగత కార్యదర్శి దివాకర్ స్థానిక నాయకుడు గిరినాయుడు పుంగనూరు పలమనేరు నియోజకవర్గాలకు చెందిన యువత పాల్గొన్నారు.

# వివాదంలో ఉన్న భూమిని ట్రాక్టర్ తో దున్నాలని ప్రయత్నం





**పుంగనూరు ప్రతినిధి ఆగస్టు 25 రిపబ్లిక్ న్యూస్ :**
చౌడేపల్లిమండలంలోని ,కాగతి గ్రామ పంచాయతీ, చింతమాకులపల్లి రెవిన్యూ సర్వే నెంబర్ 316/4 నందు 1.54 సెంట్ల భూమి వివాదం పై రెవిన్యూ వారు సదరు భూమి సర్వే చేసే వరకు ఎవరు ప్రవేశించకూడదని హెచ్చరిక జారీచేశారు. ఇదిలా ఉండగా చిన్న ఓబనపల్లి కి చెందిన మురళీ, మునికాంత, ఉమా, శంకర, సరస్వతమ్మ, లక్ష్మి లు కలసి ఉదయాన్నే సదరు వివాద భూమిని ట్రాక్టర్ సహాయంతో పొలం దున్నడానికి ప్రయత్నం చేయగా అదే గ్రామానికి చెందిన సుమిత్ర, మధుసూదన్ లు అడ్డుకున్నారు. అక్కడే గల మురళీ, మునికాంత, ఉమా, శంకర, సరస్వతమ్మ, లక్ష్మి లు అడ్డు వచ్చిన సుమిత్రను, ఆవిడ భర్తను కొట్టి, తిట్టి ట్రాక్టర్ తో గుద్ది చంపాలని ప్రయత్నం చేశారు. ఈ సంఘటణ లో సుమిత్ర ట్రాక్టర్ పై పడటంతో కుడి చెయ్యి చిటికన వ్రేలు దగ్గర రక్తగాయం అయ్యింది. అంతే కాకుండా నడుము కు బలమైన మూగగాయం అవడంతో నడవడానికి ఇబ్బందిగా ఉండటంతో హటాహుటిన పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో జాయిన్ చేపించారు. అకడాక్టర్లు చికిత్స అనంతరం అడ్మిషన్ చేసుకున్నారు.

# మలేషియా లో అద్భుతంగా భారతీయ కళ ఉత్సవ్






**చౌడేపల్లి ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్) ఆగస్టు 25.** మలేషియా మరియు భారతదేశంలోని తెలుగు సమాజానికి మధ్య సంబంధాన్ని పెంచడంలో డా. పైడి అంకయ్య అవిశ్రాంత కృషికి మరువలేనిది. మాలేసియా లోని క్లాంగ్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో ఆంధ్ర మరియు తెలంగాణ నుండి 24 మంది అంకితభావంతో కూడిన నృత్యకారులను తీసుకువచ్చిన ఉమ్మడి చిత్తూరు జిల్లా, తిరుపతి కి చెందిన వే ఫౌండేషన్ నిర్వహించిన మరో సాంస్కృతిక నృత్య కార్యక్రమానికి మద్దతు ఇచ్చిందని ముఖ్య అతిధి స్టేట్ ఏసిపి విజయరావు అన్నారు. అయన కుటుంబ సభ్యులతో వచ్చి కార్యక్రమం ముగిసే వరకు అక్కడే ఉన్నారు. నృత్యకారులు చాలా ప్రొఫెషనల్‌గా ఉన్నారు మరియు భరతనాట్య నృత్యాలను ప్రదర్శించారు. మా స్థానిక గాయకుడు ఐఓజి అప్పారావు తన మంచి పాటల ఎంపిక మరియు ప్రత్యేకమైన వేదిక ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించాయి. మొత్తంమీద ఇది అందరికీ గుర్తుండిపోయే సాయంత్రం మనకు మరియు భారతదేశంలోని తెలుగు సమాజానికి మధ్య సంబంధాన్ని పెంచడంలో డాక్టర్ పైడి అంకయ్య అవిశ్రాంత కృషికి మరువలేనిదని అన్నారు.ఆయనకి కృతజ్ఞతలు తెలిపారు. మలేసియా తెలుగు సంఘం కమిటీ సభ్యులు తమ కుటుంబ సభ్యులతో పాటు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో గురువులు శాంతిశ్రీ హిమబిందు వారి శిష్య బృందం అహుతులను అలరించాయి.మాలేసియా తెలుగు సంఘం క్లాంగ్ శాఖ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, రామచంద్ర, లక్ష్మి మరియు సభ్యులు పాల్గొన్నారు.

రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888



# ఋణ వసూళ్ల కు ప్రైవేట్ ఏజెన్సీ లను ప్రభుత్వం రద్దు చేయాలి

**-కార్డ్స్ వ్యవస్థాపకులు ఉత్తరాది**

**- బ్యాంక్ లు సైతం ప్రైవేట్ కిరాయి ఏజెన్సీ లను నియమించుకోవటం సిగ్గుచేటు**

**- ఏ ఋణన్ని అయినా కోర్టు ద్వారానే వసూలు చేసుకునే విధంగా ప్రభుత్వ చర్యలు అమలు చేయాలి .**

**- వడ్డీ వ్యాపారస్తుల వేధింపుల నుండి ఋణ గ్రస్తులకు రక్షణ కల్పించాలి.**



**పుంగనూరు ప్రతినిధి 25 ఆగస్టు రిపబ్లిక్ న్యూస్**

ఋణ లావాదేవీలకు సంబందించి న్యాయవాది ధ్రువీకరణ తప్పనిసరి చేసే విధంగా ప్రభుత్వం బిల్లును ప్రవేశ పెట్టాలని సెంటర్ ఫర్ ఆక్ట్స్ అండ్ రైట్స్ దెవలప్మెంట్ సొసైటీ ప్రధాన కార్యాలయం చౌడేపల్లి లో సోమవారం జరిగిన సంస్థ సమావేశంలో కార్డ్స్ వ్యవస్థాపకులు ఉత్తరాది హరిప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఋణాలు వసూలుకు కిరాయి మూకలతో దాడులు దౌర్జన్యాలు జరిపిస్తున్నారు . ప్రభుత్వాలు కూడా ప్రైవేట్ వ్యక్తులను ఋణాలు వసూలుకు ఉపాధి ముసుగులో దాదా గిరికి కిరాయి సైన్యాన్ని ప్రోత్సహస్తున్నట్టుగా వుంది . తద్వారా వడ్డీ వ్యాపారస్తులు ఘోరమైన దౌర్జన్యాలతో ఋణ గ్రస్తులను వేదిస్తున్నారు,హింసిస్తున్నారు . కొన్ని పరిస్థితుల్లో దాడులు చేస్తు కుటుంబంలో పిల్లలను , వృద్దులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు . వడ్డీ వ్యాపారస్తులు దౌర్జన్యాలపై పోలీస్ లకు ఫిర్యాదులు చేస్తున్నా బాధితులకు ఏ విధమైన రక్షణ లేకపోతుంది.న్యాయం జరగడం లేదు.ప్రతి ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీ ల్లోను , వడ్డీ వ్యాపార కార్యాలయాల్లోను ఋణ గ్రస్తులను బెదిరించటానికి ఒక రకమైన కిరాయి మూకలను బాహటంగానే పెంచి పోషిస్తున్నారు అనడంలో సందేహం లేదు.వారి వేధింపులు , చేష్టలు చాలా వికృతంగా ఉంటుంటాయి.బాధితుల ఘోషకు ఎవ్వరు అండగా నిలవక పోగా ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై కూడా దాడులు చేస్తున్నారు . ప్రజల జీవన అవసరాలు పైన పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వం ఒక ప్రత్యేక పర్యవేక్షణ జరిపించి ఋణ వసూళ్లకు ప్రైవేట్ ఏజెన్సీ లను ప్రభుత్వం ప్రోత్సహించ కుండా తక్షణమే ఆ తరహా ప్రైవేట్ ఏజెన్సీ లను ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని ఆయన కోరారు.

ఋణ వసూళ్లకు ప్రభుత్వ రంగ సంస్థ లైన బ్యాంకులు కూడా లోను రికవరీలకు ప్రైవేట్ ఏజెన్సీ లను నియమించుకోవటం సిగ్గు మాలిన చర్యగా బావించాలి . చట్ట నిబంధనలకూడా వ్యతిరేకంగా ప్రైవేట్ గుండాలను ఉపాధి ముసుగులో ప్రభుత్వం ప్రోత్సహించటం బాదాకరం . బ్యాంకులు అధికారికంగా గురించిన ఋణ వసూళ్ల ప్రభుత్వ ఏజెన్సీల మంటు ఋణగ్రస్తులను తీవ్ర మానసిక వేధింపులకు గురి చేస్తున్నారు.వీరి విధి నిర్వహణలో పసి పిల్లలు,మహిళలు, వృద్ధులు సైతం కొన్ని సందర్భాలలో తీవ్రంగా నష్ట పోతున్నారు.గాయ పడుతున్నారు.చట్ట బద్ధమైన హక్కులు కానరాని విధంగా ఋణ వసూళ్లకు ప్రైవేట్ ఏజెన్సీలు తెగబడుతున్నాయి . రికవరీ మూకల దాడుల్లో గాయపడిన బాధితులకు పోలీస్ లు సైతం రక్షణ కల్పించలేని విధంగా ప్రేక్షక పాత్రకు పరిమితం అవుతున్నారు.న్యాయం అందక, రక్షణ దొరకక ప్రైవేట్ ఏజెన్సీ దాడులకు బాధితులు తలాగ్గాల్సి వస్తుంది.కొన్ని ప్రాంతాల్లో వడ్డీ వ్యాపారస్తుల వేధింపులకు తాళలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.ఈ మధ్య వడ్డీ వ్యారస్తులు, కార్పొరేట్, ప్రైవేట్ , ప్రభుత్వం నియమించుకుంటున్న ప్రైవేట్ ఏజెన్సీలు సాంకేతిక పరిజ్ఞానంతో ఋణ గ్రస్తుడు పరిచయస్తులకు,బంధువులకు, కుటుంబ సభ్యులకు ఫోన్లు చేస్తు అసభ్య కరంగా మాట్లాడుతున్నారు.కొన్ని ప్రైవేట్ ఏజెన్సీల దౌర్జన్య మూకలు ఫోన్లు చేసి మీ అమ్మాయి ఫోటోలను నగ్నంగా చిత్రికరించి సోషల్ మీడియా లో అప్లోడ్ చేస్తాం అని బెదిరిస్తున్నారని ఆయన తీవ్ర ఆవేదన చెందారు.కాలయాపనకు , వివాదాలకు తావు లేకుండా ఏ ఋణాన్నైనా చట్ట బద్ధంగా వసూలు కాబడే విధంగా ఒక బలమైన ప్రభుత్వ వ్యవస్థను అమలు చేసే విధంగా ప్రభుత్వం దృష్టి సారించాలి.ఋణ గ్రస్తులు , ఋణ దారుల మధ్య ఏర్పడే వివాదాలు 6 నెలలు దాటకుండా తీర్పులు వెలువడే విధంగా చట్ట సవరణలు జరిపి శాంతి భద్రతలకు ప్రభుత్వం ఆదర్శంగా నిలవాలి . ఏ విధమైన ఋణ లావాదేవీలు కైనా ప్రాదిమిక రోజు నుండి 10 ఏళు అనుభవం గల న్యాయవాది ధ్రువీకరణను తప్పనిసరి చేస్తు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలను అమల్లోకి తేవాలి.తద్వారా ఋణ బాధితులు,ఋణ దారులు మధ్య సమస్యలు సర్దుమణుగుతాయి . ప్రస్తుత వడ్డీ వ్యాపారస్తుల దాడులు, దౌర్జ్యలకు ప్రభుత్వాల అసమర్థతే ప్రధాన కారణంగా బావించాలి . ప్రస్తుతం ప్రచారంలో ఉన్నటువంటి కాల్ మణి కేసులు బాధితులను కాపాడలేక పోగా వడ్డీ వ్యాపారస్తులకు అండగా నిలుస్తు బాధితులను వెక్కిరిస్తున్నట్టుగా వుంది . వేధింపులు ఆగవు , చట్టాలు రక్షించవు , పాలకుల అసమర్ధత బాదితులను నిత్యం వేదిస్తూనే వుంటున్నాయి.మెరుగైన సంస్కరణలతో చట్ట పరమైన హక్కులు ప్రజలకు అందే విధంగా ప్రభుత్వ చర్యలు కాబడే విధంగా పాలనా విధానాలు అమలు కాబడాలని,వడ్డీ వ్యాపారస్తులు , ప్రైవేట్, కార్పొరేట్ ఋణ వేధింపుల నుండి మానసిక ఒత్తిడిలకు గురవుతున్న బాధితులకు సెంటర్ ఫర్ ఆక్ట్స్ అండ్ రైట్స్ దెవలప్మెంట్ సొసైటీ రి. నెం:133/2024 వ్యవస్థాపకులు ఉత్తరాది హరిప్రసాద్ బాధితులకు భరోసా ఇచ్చారు.

# అప్పులు చేసి పరారైన వ్యక్తుల అరెస్ట్, రిమాండ్ కు తరలింపు

## -కోరుట్ల ఎస్సై చిరంజీవి

**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 25 (రిపబ్లిక్ న్యూస్)** అప్పులు తీసుకుని పరారై, తప్పించుకుని తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు కోరుట్ల ఎస్సై చిరంజీవి సోమవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. కోరుట్ల పట్టణంలోని కాల్వగడ్డ ప్రాంతానికి చెందిన రహమతి బేగం, భర్త : గౌసుద్దీన్ వాజిద్, మహమ్మద్ గౌసుద్దీన్ వాజీద్ లు 2023 వ సంవత్సరంలో కోరుట్ల పట్టణానికి చెందిన సుమారు 50 మంది వ్యక్తుల దగ్గర, వారి కుటుంబ సభ్యుల దగ్గర సుమారు 1,10,40,000/- రూపాయలు అప్పుగా తీసుకొని, అట్టి డబ్బులతో బట్టల వ్యాపారం పెట్టుకొని, వారి కొడుకును చదువుల నిమిత్తం లండన్ కు పంపించారు. అప్పటినుండి వీరు ఊరు విడిచి పెట్టి, హైదరాబాదులోనే ఉంటూ తప్పించుకొని తిరుగుతున్నారు. వీరిపై 2023 లోనే కేసు నమోదు కాగా, అప్పటినుండి పరారీలో ఉన్నారు. కోరుట్ల ఎస్సై ఎం.చిరంజీవి ఆదివారం రోజున హైదరాబాద్ వెళ్లి వీరిని కోరుట్లకు పట్టుకొని తీసుకు వచ్చి రిమాండ్ కు తరలించారు.

# నోట్ బుక్స్, పండ్లు పంపిణీ చేసిన ఎన్ఆర్ఐ, బిజెపి నాయకులు నిమిషకవి నవీన్

**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 25 (రిపబ్లిక్ న్యూస్)**



నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ జన్మదినం సందర్భంగా ఎన్ఆర్ఐ, సామాజిక సేవకులు, బిజెపి నాయకులు అయిలాపూర్ గ్రామానికి చెందిన నిమిషకవి నవీన్ సోమవారం కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, శ్రీ సరస్వతి శిశు మందిరంలో, కోరుట్ల పట్టణంలో కోరుట్ల ప్రెస్ క్లబ్ - ఐఎంఏ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో పండ్లు, మిఠాయిలు, నోట్ బుక్స్ ను పంపిణీ చేశారు. నవీన్ వెంట బిజెపి నాయకులు అంబల్ల సుదర్శన్, బండి మురళిగౌడ్, ఏలేటి లింగారెడ్డి, అన్నెల సురేష్, రాహుల్, తేజ తదితరులు ఉన్నారు.

# రేషన్ డీలర్ల కమిషన్ బకాయిలు విడుదల చేయాలి

## ఆర్డీవో, తహసీల్దార్ లకు వినతి పత్రం



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 25 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణ రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో గత 05 నెలల కమిషన్ బకాయిలు విడుదల చేయాలని కోరుతూ సోమవారం స్థానిక ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ డీలర్లకు ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు 05 నెలల కమిషన్ చెల్లించినందున రేషన్ డీలర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, డీలర్ల కమిషన్ త్వరగా విడుదల చేయించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో 17,200 మంది రేషన్ డీలర్లు ఉన్నారని, ప్రభుత్వ ఉత్తర్వుల కనుగుణంగా డీలర్లు ఈ సంవత్సరం ఏప్రిల్, మే నెలల వారీగా రెండు నెలలు బియ్యం పంపిణీ చేయడం జరిగిందని, ఆ తర్వాత జూన్, జులై, ఆగస్టు మూడు నెలల బియ్యం ప్రజలకు ప్రభుత్వ ఆదేశానుసారం ఉదయం 07 నుండి రాత్రి 11 గం.ల వరకు అత్యంత పారదర్శకంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం గత ఐదు నెలలుగా రేషన్ డీలర్లకు కమిషన్ విడుదల చేయడం లేదని, ఏ నెల కమిషన్ ఆ నెలలో డీలర్ల ఖాతాలో జమ చేయని కారణంగా రేషన్ డీలర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ, అప్పులపాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్లకు ఇచ్చే కమిషన్ ను వేరు వేరుగా కాకుండా, పాత పద్ధతిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్ల కమిషన్ ఒకే సారి విడుదల చేసి, డీలర్ల ఖాతాలో జమ అయ్యే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం నాయకులు శంకర్, వెంకటి, నవీన్, శ్రీనివాస్, రమేష్, ఆనంద్, పరమేశ్వర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లవాగు ప్రాజెక్ట్ నుండి ఎడమ మరియు కుడి కాలువ ద్వారా

# రైతుల పంటలకు నీటిని అదికారులతో కలిసి విడుదల చేసిన

## నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 26రిపబ్లిక్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గం

సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు ప్రాజెక్ట్ లోని ఎడమ మరియు కుడి కాలువ గత ఆరు ఏడు సంవత్సరాలుగా మట్టితో నిండి నీరు చివరి ఆయకట్టవరకూ వెళ్లకుండా మధ్యలో గండ్లు ఏర్పడి నీరు వృధా అవుతుందని ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి గారి ముందు చూపుతో పూడికను జెసిబి మరియు డాక్టర్ల సహాయంతో తొలగించి పూడికతీత పూర్తయినందున ఈరోజు నల్లవాగు ప్రాజెక్టులో నుండి నీటిని కుడి మరియు ఎడమ కాలువలకు అధికారులతో కలిసి నీటిని విడుదల చేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ

? గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వలన ప్రాజెక్టు యొక్క కుడి మరియు ఎడమ కాలువలు పూర్తిగా మట్టితో నిండి గండ్లు ఏర్పడి నీరు ప్రవహించకుండా ఎక్కడికక్కడ గళ్ళు ఏర్పడడంతో కాలువలను పట్టించుకోకపోవడంతో నీరు వృధా అయితుందని



వెంటనే అధికారులతో మాట్లాడి పూడికతీయుటకు ఏర్పాటు చేసి పూడికా తీయడం వలన కొంచెం రైతులకు నీటిని వదలడం ఆలస్యమైందని ఇప్పుడు పూడిక తీయడం పూర్తయిన సందర్భంగా నీటి ప్రవాహం చివరి ఆయకట్టు వరకు నీరును అందించడానికి సులభమైందని ఎమ్మెల్యే అన్నారు

? నల్ల వాగు ప్రాజెక్టు యొక్క కుడి మరియు ఎడమ కాలువల పూడిక తీయడం వలన రైతులు ఎంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు గత ప్రభుత్వం మరియు మాజీ ఎమ్మెల్యే కేవలం కాలువలను మరమ్మత్తులు చేసినట్టు చూపించి బిల్లులను అమాంతం దోచుకున్నారని రైతులు ఆరోపించారనీ అక్కడి రైతులు ఎమ్మెల్యే తో అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు యాదవ రెడ్డి మాజీ సర్పంచ్, మోహన్ రెడ్డి, జిత్తు రెడ్డి, మల్లొడ్డి,తుకారం,జైరాజ్,కృష్ణ,బండారి సాయిలు, శ్రీనివాస్ పాటిల్ మాజీ సర్పంచ్, గుండు మోహన్,జమీల్, పురుషోత్తం,నరేందర్,రాజా గౌడ్,శ్యాంప్రసాద్ యూత్ కాంగ్రెస్ నాయకులు, మహేశ్వర్ పాటిల్, వీరచారి,లక్ష్మయ్య,కృష్ణమూర్తి, స%శీ%తోష్,సురేష్, నరసింహారెడ్డి, ఎం,కృష్ణ, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో మహేష్ కుమార్ గౌడ్ దిష్టిబొమ్మ దగ్ధం

**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 25 (రిపబ్లిక్ న్యూస్)**

భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మల్యాల మారుతి మాట్లాడుతూ... పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ చేస్తున్నది ప్రజా హిత యాత్ర కాదు.. 'కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ ను ఖతం చేసే యాత్ర' గా అభివర్ణించారు. జగిత్యాల, చొప్పదండి, కరీంనగర్ లో దొంగ ఓట్లు వేయడంవల్లే బండి సంజయ్ గెలిచారని చెప్పడమంటే కరీంనగర్ ఉమ్మడి ప్రజలను దొంగలని చెప్పడమేనన్నారు. ఉమ్మడి కరీంనగర్ ప్రజలను అవమానించిన మహేశ్ గౌడ్ తక్షణమే కరీంనగర్ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్ బీసీ కాబట్టే బీజేపీ అధ్యక్ష పదవి నుండి తీసేశారని గతంలో చెప్పిన మహేశ్ గౌడ్ ఇప్పుడేమో బండి సంజయ్ దేశ్ ముఖ్, దొర అని మాట్లాడుతున్నడనీ, ఎప్పుడు ఏం మాట్లాడుతున్నడో ఆయనకే అర్థం కావడం లేదన్నారు. బహుశా ఆయనకు మతి భ్రమించినట్లుందని, మహేశ్ గౌడ్ ను ఎర్రగడ్డ మెంటల్ ఆసుపత్రిలో చేర్పించాలన్నారు. కరినగరం ముద్దుబిడ్డ బండి సంజయ్ పొద్దున్నే లేస్తే కరీంనగర్ ప్రజలకు ఏం చేయాలని తపించే వ్యక్తి అని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు తూట్లు పొడిచి కరీంనగర్ ప్రజలకు వెన్నుపోటు పొడిచిన పార్టీ కాంగ్రెస్ అని ఆరోపించారు. ప్రతి గ్రామ పంచాయతీకి నిధులు తీసుకొచ్చిన ఘనత బండి సంజయ్ దేనని, మరి కాంగ్రెస్ పార్టీ ఈ 20 నెలల పాలనలో ఒక్క పంచాయతీకైనా నయాపైసా అయినా ఇచ్చిందా అని ప్రశ్నించారు. 20 నెలల్లో పంచాయతీలకు ఒక్కపైసా ఇయ్యని ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ఒక్కటంటే ఒక్క పనైనా చేసిందా అన్నారు. ఫలానా పని చేసినం, కరీంనగర్ కు ఇచ్చిన ఫలానా హామీ నెరవేర్చినం అని చెప్పే దమ్ముందా మీకు, మీకు దమ్ముంటే కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభివృద్ధి గత 20 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలని సవాల్ విసిరారు. హిందూ ధర్మం కోసం, సనాతన ధర్మం కోసం నిరంతరం పోరాడే పార్టీ బీజేపీ, పోరాడే నాయకుడు బండి సంజయ్ అన్నారు. రంజాన్ పండుగలకు, మక్కా పర్యటనకు ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంటే ఎన్నడైనా కాంగ్రెస్ నేతలు స్పందించారా, గోమాతలను వధిస్తుంటే ఎన్నడైనా మాట్లాడారా, బైంసా అల్లర్లు, పాతబస్తీ అల్లర్లుసహా తెలంగాణలో మైనారిటీ మూకలు హిందువులపై దాడులు చేసి ఇండ్లు తగలబెడితే ఎన్నడైనా నోరు మెదిపారా, 15 నిమిషాల టైమిస్తే హిందువులను ఖతం చేస్తామని అక్బరుద్దీన్ ఒవైసీ మాట్లాడితే మాట్లాడారా అని ప్రశ్నించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల పేరుతో 10 శాతం రిజర్వేషన్లను ముస్లింలకు కట్టబెట్టి బీసీల గొంతు కోస్తుంటే నోరెందుకు మెదపడం లేదన్నారు. ఢిల్లీలో రాహుల్, ఒవైసీ, రేవంత్ రెడ్డి, మీరు కలిసి బీసీల పేరుతో ముస్లింలకు లాభం చేకూర్చాలని కుట్ర చేసింది మీరు కాదా అని ఆరోపించారు. అందుకే బీసీలకు 5 శాతం రిజర్వేషన్లు మాత్రమే కల్పించి 10 శాతం రిజర్వేషన్లు కట్టబెట్టాలని బిల్లు రడీ చేసింది మీరు కాదా అన్నారు. బీసీ నాయకుడివైన నువ్వెందుకు మాట్లాడలేదని, మైనారిటీ ఓట్ల కోసం హిందువులకు అడుగడుగునా అన్యాయం చేస్తుంటే ఎన్నడైనా మాట్లాడారా? హిందువులపై దాడులు చేస్తున్న ఎంఐఎంతో పొత్తేందని ఎన్నడైనా కాంగ్రెస్ ను నిలదీశారా? వీటన్నింటిపై మాట్లాడుతోంది బండి సంజయ్ అని అన్నారు. బండి సంజయ్ ఎంపీగా ఎన్నికైనప్పటి నుండి ఇప్పటి వరకు (గత ఆరేళ్లలో) కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం మొత్తం 20 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులు తీసుకొచ్చి, కరీంనగర్ నుండి వరంగల్ వరకు 04 లేన్ విస్తరణ కోసం రూ.2,146 కోట్ల 86 లక్షలు, ఎల్కతుర్తి నుండి సిద్దిపేట వరకు విస్తరణ పనుల కోసం రూ.578 కోట్ల 85 లక్షలు, ఎంపీ లాడ్స్, నరేగ, సీఆర్ఐఎఫ్ స్కీం కింద బోర్లు, రోడ్లు, కమ్యూనిటీ హాల్స్, స్మశానవాటిక



కాంపౌండ్ వాల్స్ పేరుతో ప్రతి గ్రామ పంచాయతీకి సగటున రూ.10 లక్షల నుండి రూ.50 లక్షల దాకా నిధులిచ్చిండని తెలిపారు. కరీంనగర్ ప్రజల చిరకాల వాంఛ తీగలగుట్టపల్లి ఆర్వోబీ కోసం రూ.154 కోట్ల 74 లక్షలు, (కేంద్ర రహదారుల మౌలిక సదుపాయాల నిధి) ద్వారా దాదాపు రూ.300 కోట్ల, గ్రామీణ సడక్ యోజన కింద రూ.120 కోట్ల 90 లక్షలు, శాతవాహన యూనివర్శిటీకి 12 బీ హెూదా, ఎస్సారార్ కళాశాలకు అటానమస్ హెూదా, కరీంనగర్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ కోసం రూ.51 కోట్ల 80 లక్షలు తీసుకొచ్చి ఎయిర్ పోర్టు లెక్క మార్చిండన్నారు. రుక్మాపూర్ లో సైనిక్ స్కూల్ ఏర్పాటు, దశాబ్దకాలంగా పెండింగ్ లో ఉన్న జమ్మికుంట ఉప్పల్ ఆర్వోబీ పనులను పూర్తి చేయించి 1, 2 నెలల్లో ఆర్వోబీ ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నడన్నారు. కరీంనగర్ ప్రజల చిరకాల వాంఛ తీగలగుట్టపల్లి ఆర్వోబీ నిర్మాణం కోసం రూ.156 కోట్లతో ప్రతిపాదనలు, నిధులివ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రాకపోవడంతో కేంద్రమే పూర్తి స్థాయిలో నిధులు మంజూరు చేసి, పనులు కొనసాగుతున్నాయన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని కుల సంఘాలకు భవన నిర్మాణంసహా వివిధ అభివృద్ధి పేరుతో సగటున రూ.5 లక్షల నుండి 10 లక్షల దాకా నిధులు మంజూరు, కరీంనగర్ నుండి జగిత్యాల వరకు 4 లేన్ విస్తరణ కోసం రూ.2151 కోట్ల 35 లక్షల ప్రతిపాదనకు కేంద్రం ఆమోదించేలా చేసి అన్ని అడ్డకుంలను అధిగమిస్తూ త్వరలోనే పనులు ప్రారంభించేలా చేయబోతున్నడని తెలిపారు. బండి సంజయ్ దొంగ ఓట్లతోనే గెలిచాడని, అవి లేకుంటే బండి సంజయ్ గెలిచే వారే కాదని మహేశ్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు దారుణమన్నారు. దొంగ ఓట్లని చెప్పి కరీంనగర్ ప్రజల దొంగలని అంటరా? దొంగలని అవమానించడం సిగ్గు చేటని, మహేశ్ గౌడ్ కరీంనగర్ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నిరంతరం కరీంనగర్ ప్రజల అభివృద్ధి, సంక్షేమం గురించి ఆరాటపడుతూ పోరాడే బండి సంజయ్ ను ప్రజలు గుండెల్లో పెట్టుకుని గెలిపిస్తున్నరని, 2019 ఎంపీ ఎన్నికల్లో 89 వేల 500 ఓట్ల మెజారిటీతో గెలిపిస్తే ఈసారి ఏకంగా 2 లక్షల 25 వేల ఓట్లకుపైగా బంపర్ మెజారిటీతో గెలిచింపి బండి సంజయ్ మా గుండె చప్పుడు అని చాటి చెప్పారు. అట్లాంటి నాయకుడిపై మీరా మాట్లాడేది అని ప్రశ్నించారు. తెలంగాణలో దొంగ ఓట్లున్నయ్. ఆ దొంగ ఓట్లతోనే బీజేపీ ఎంపీలు గెలిచారని అడ్డగోలుగా వాగుతున్న మహేశ్ కుమార్ ను అడుగుతున్నామని, దొంగ ఓట్లుంటే 8 మంది ఎంపీలే ఎందుకు గెలుస్తారని అన్నారు. మొత్తం 17 మంది బీజేపీ ఎంపీలే గెలిచే వాళు కదా, తెలంగాణలో 8 ఎమ్మెల్యే సీట్లే ఎందుకు వస్తాయి, దొంగ ఓట్లనే వాడుకుంటే ఏకంగా అధికారంలోకి వచ్చే వాళ్లం కదా అని అన్నారు. తెలంగాణలో దొంగ ఓట్లు ఉండటంవల్లే కాంగ్రెస్ నుండి 63 మంది ఎమ్మెల్యేలు గెలిచి అధికారంలోకి వచ్చారా, దొంగ ఓట్లతోనే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందా అన్నారు. పోనీ అధికారంలోకి వచ్చి 20 నెలలైంది కదా, దొంగ ఓట్లను ఎందుకు తొలగించలేదన్నారు. ఎన్నికల అంశం ఎలక్షన్ కమిషన్ చూస్తున్నా, ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు చేసేది రాష్ట్ర ప్రభుత్వ అధికారులే కదా, మరి వాటిని ఎందుకు బయటపెట్టడం లేదని ప్రశ్నించారు. బండి సంజయ్ ను విమర్శిస్తే జనం నమ్మడానికి సిద్దంగా లేరనే సంగతి గుర్తుంచుకోవాలని, ఇట్లనే మాట్లాడితే స్థానిక ఎన్నికల్లో కర్రుకాల్చి వాత పెడతారనే సంగతి గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వర్రావు, మాజీ మండల అధ్యక్షులు కంటే సత్యనారాయణ, సీనియర్ నాయకులు బద్రి సత్యం, గాందారి శ్రీను, బీజేవైఎం మండల అధ్యక్షులు అరె శివ, ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి, ఉపాధ్యక్షులు అల్గోట్, దండిక లింగం, ప్రమోద్, కోశాధికారి వొడ్డాటి సునీల్, కల్లెడ ప్రసాద్, మల్యాల శ్రీకర్, మామిడిపెల్లి ప్రవీణ్, అన్నం మహేష్, సాయిరెడ్డి, సాంతారం తదితరులు పాల్గొన్నారు.